



# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, మంగళవారం 24-01-2022 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 107 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## కేంద్ర శాఖల కార్యదర్శులతో ఏపీ బృందం భేటీ

### త్వరలోనే మంచి సమాచారం వస్తుంది ... వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ నేత విజయసాయిరెడ్డి



న్యూఢిల్లీ: కేంద్ర కార్యదర్శుల బృందంతో ఏపీ ప్రతినిధుల బృందం భేటీ ముగిసింది. సుమారు రెండున్నర గంటలపాటు ఈ సమావేశం కొనసాగింది. సమావేశం అనంతరం , వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ నేత విజయసాయిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ... ప్రధానమంత్రికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇచ్చిన వినతిపత్రం లోని అన్ని అంశాలను ఈ సమావేశంలో చర్చించామని,పరిష్కార మార్గాలను అన్వేషించామన్నారు.

సమావేశం మొత్తం సానుకూలంగా జరిగిందని, త్వరలోనే మంచి సమాచారం వస్తుందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి 20 మంది ఉన్నతాధికారులు, ప్రధానమంత్రి కార్యాలయ అధికారులు సమావేశంలో పాల్గొన్నారని, దీనికి కొనసాగింపుగా సంబంధిత అధికారులు నిరంతరం సంప్రదింపులు చేసి, ఈ అంశాలన్నింటినీ ముందు తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. పోలవరం సవరించిన అంచనాలను యధావిధిగా ఆమోదించేందుకు ఒక అవగాహనకు వచ్చినట్లు తెలిపారు. పునరావాసం సహా అన్ని అంశాలపై రాష్ట్రానికి ప్రయోజనం కలిగే విధంగా చర్చలు జరిగాయని అన్నారు. ముఖ్యమంత్రికి, రాష్ట్రానికి ప్రధానమంత్రి ఇస్తున్న ప్రాధాన్యత కు ఈ సమావేశం నిదర్శనమని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ పెండింగ్ సమస్యలపై కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధుల బృందం సోమవారం భేటీ అయింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి నేతృత్వం వహిస్తున్న ఈ బృందంలో ఏపీ ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మ సహా ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు. పోలవరం ప్రాజెక్టు సవరించిన అంచనాలను ఆమోదించాలని రాష్ట్ర ప్రతినిధుల బృందం కేంద్ర కార్యదర్శుల బృందాన్ని కోరింది. రెవెన్యూ లోటు కింద రాష్ట్రానికి రావాల్సిన నిధులు మంజూరు చేయాలని, విభజన చట్టం ప్రకారం ఏర్పాటు చేయాల్సిన సంస్థలన్నింటికీ నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధుల బృందం కోరింది.

కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) సాంకేతిక సలహా కమిటీ (టీఏసీ) ఆమోదించిన మేరకు పోలవరం ప్రాజెక్టుకు 2017-18 ధరల ప్రకారం సవరించిన అంచనా వ్యయం రూ.55,656.87 కోట్లను ఆమోదించి, నిధులు విడుదల చేస్తే.. యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్టును పూర్తి చేయడానికి అవకాశం ఉంటుంది. దేశంలో మిగిలిన 15 జాతీయ ప్రాజెక్టుల తరహాలోనే పోలవరానికి నీటి పారుదల, తాగునీటి వ్యయాలను ఒక్కటిగానే పరిగణించి నిధులివ్వాలి. పోలవరం ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిన రూ.2,100 కోట్లను త్వరితగతిన మంజూరు చేసి, ప్రాజెక్టు పనులకు అంతరాయం కలగకుండా చూడాలి. రాష్ట్ర విభజనతో 58 శాతం జనాభా ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు 45 శాతం ఆదాయం (రెవెన్యూ) మాత్రమే దక్కింది. 2015-16లో తెలంగాణ తలసరి ఆదాయం రూ.15,454 కాగా.. ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం రూ.8,979 మాత్రమే. రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి

తరువాయి 2లో..

## 'ఉద్యోగులు ఎప్పుడూ ప్రభుత్వంలో భాగమే'

### రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి



అమరావతి: పీఆర్సీ అంశంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీని గుర్తించబోమని ఉద్యోగ సంఘాలు చెప్పడం ప్రతిష్టంభన పెంచడమే అవుతుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు.

ఇన్నాళ్లూ ఏ శాంటిటీతో చర్చలు జరపారని సజ్జల ప్రశ్నించారు. పీఆర్సీపై అనుమానాలు ఉంటే కమిటీని అడిగి తెలుసుకోవచ్చన్నారు. అందుకోసమే తాము కమిటీ వేశామన్నారు.

ఉద్యోగుల ప్రతినిధులు వస్తే చర్చిద్దామని భావించామన్నారు. సోమవారం పీఆర్సీపై మంత్రుల కమిటీ సమావేశం ముగిసిన తర్వాత సజ్జల మీడియాతో మాట్లాడారు. 'ఉద్యోగులు పరిస్థితిని అర్థం చేసుకోవాలి. రేపు కూడా చర్చలకు రమ్మని పిలుస్తాం. కమిటీని గుర్తించబోమని చెప్పడం ప్రతిష్టంభన పెంచడమే. ఉద్యోగుల అంశంపై కమిటీ మధ్యవర్తిత్వం వహిస్తుంది. మేము ఎప్పుడూ చర్చలకు సిద్ధంగానే ఉన్నాం.

ఉద్యోగులను చర్చలకు పిలిచాం. చర్చలకు ఉద్యోగ సంఘాలు రాలేదు. చర్చలకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఉద్యోగులు ఎప్పుడూ ప్రభుత్వంలో భాగమే' అని తెలిపారు. 'ఉద్యోగులు పరిస్థితిని అర్థం చేసుకోవాలి. రేపు కూడా చర్చలకు రమ్మని పిలుస్తాం. కమిటీని గుర్తించబోమని చెప్పడం ప్రతిష్టంభన పెంచడమే.

ఉద్యోగుల అంశంపై కమిటీ మధ్యవర్తిత్వం వహిస్తుంది. మేము ఎప్పుడూ చర్చలకు సిద్ధంగానే ఉన్నాం. ఉద్యోగులను చర్చలకు పిలిచాం.

చర్చలకు ఉద్యోగ సంఘాలు రాలేదు. చర్చలకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఉద్యోగులు ఎప్పుడూ ప్రభుత్వంలో భాగమే' అని తెలిపారు.

## మహిళల ఖాతాల్లోకి నేడు రూ.15 వేలు జమ



అమరావతి : అగ్రవర్ణ మహిళలకు మెరుగైన జీవనోపాధి, ఆర్థిక సాధికారతే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం తీసుకొచ్చిన వైఎస్సార్ ఈబీసీ నేస్తం పథకాన్ని సీఎం జగన్ ప్రారంభించనున్నారు. మంగళవారం వర్చువల్‌గా ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని 3.92 లక్షల మందికి లబ్ధిదారులకు రూ.589 కోట్లు విడుదల చేయనున్నారు. కంప్యూటర్ బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జగన్ ఈ మొత్తాన్ని జమ చేయనున్నారు. ఈ పథకం ద్వారా ఏడాదికి రూ.15వేల చొప్పున మూడేళ్లలో రూ.45 వేలు సాయం చేయనున్నారు. 45 నుంచి 60 ఏళ్లలోపు పేద అగ్రవర్ణ మహిళలు ఈ పథకానికి అర్హులు. బ్రాహ్మణ, క్షత్రియ, రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, వెలమ, ఇతర మహిళలకు ఈబీసీ నేస్తం కింద ప్రభుత్వం ఆర్థిక సాయం చేయనుంది.

## పీఆర్సీ వ్యవహారం.. నలుగురు సభ్యులతో కమిటీ

అమరావతి : ఏపీలో పీఆర్సీకి వ్యతిరేకంగా ఉద్యోగ సంఘాల నేతలు చేస్తున్న ఆందోళనపై రాష్ట్ర ప్రభుత్వం మంత్రుల కమిటీని నియమించింది. నలుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఉద్యోగుల్లోని అనుమానాల నివృత్తికి కమిటీ ఏర్పాటు చేసినట్లు ప్రకటన విడుదల చేసింది. కమిటీలో మంత్రులు బొత్స సత్యనారా యణ, పేర్ని నాని, బుగ్గన రాజేంద్రప్రసాద్, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఉన్నారు. కమిటీ మెంబర్ కన్వీనర్‌గా సీఎస్ సమీర్‌శర్మ వ్యవహరిస్తారని ప్రభుత్వం పేర్కొంది.

మరోవైపు పీఆర్సీ స్టీరింగ్ కమిటీ నేతలు ఇవాళ ప్రభుత్వానికి సమ్మె నోటీసులు ఇచ్చారు. ఫిబ్రవరి 6 అర్ధరాత్రి నుంచి సమ్మెకు దిగుతున్నట్లు వెల్లడించారు. పీఆర్సీ జీవోలను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించిన తర్వాతే ప్రభుత్వంతో చర్చలకు వెళ్తామని స్పష్టం చేశారు. తమ డిమాండ్లను పరిగణనలోకి తీసుకోకుండా జీవోలు ఇచ్చారని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారా యణ ఆక్షేపించారు.

చర్చల్లో భాగంగా తమ సమస్యలు ఆలకించామని ప్రభుత్వం చెబుతున్నా.. వాటి పరిష్కారానికి ముందుకు రావడం లేదని ఆయన అన్నారు. కొత్త పీఆర్సీ ప్రకారం జీతాలు ఇవ్వాలని ట్రెజరీ ఉద్యోగులపై ఒత్తిడి తీసుకొస్తున్నారని ఏపీ ఎన్జీవోల సంఘం అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు ఆరోపించారు. ఉద్యోగులకు లేని తొందర ప్రభుత్వానికి ఎందుకో అర్థం కావడం లేదని ఆయన విమర్శించారు.

## ఏపీలో కొత్తగా 14వేల కరోనా కేసులు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కొవిడ్ విజృంభణ కొనసాగుతోంది. రోజు రోజుకూ కరోనా కేసులు భారీగా పెరుగుతున్నాయి. గడిచిన 24 గంటల్లో 40,266 నమూనాలు పరీక్షించగా.. కొత్తగా 14,502 కరోనా కేసులు నమోదయ్యాయి. కొవిడ్ వల్ల నిన్న పశ్చిమగోదావరిలో ఇద్దరు మృతి చెందగా, గుంటూరు, కర్నూలు, నెల్లూరు, శ్రీకాకుళం, విశాఖల్లో ఒక్కొక్కరు చొప్పున మరణించారు. కరోనా బారి నుంచి నిన్న 4,800 మంది పూర్తిగా కోలుకున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 93,305 యాక్టివ్ కేసులు ఉన్నాయని వైద్యారోగ్యశాఖ బులిటెన్‌లో తెలిపింది. అత్యధికంగా విశాఖ జిల్లాలో 1728, అనంతపురంలో 1610, ప్రకాశంలో 1597, కర్నూలులో 1551, కడపలో 1492, నెల్లూరులో 1198 కేసులు నమోదయ్యాయి. కరోనాతో పోరాడుతూ ఇప్పటివరకూ 14,549 మంది మృతి చెందారు.




## బాలబాలికలు అన్ని రంగాలలో రాణించాలి

### జిల్లా కలెక్టరు డా. ఎ.మల్లికార్జున
### రాష్ట్రీయ బాల పురస్కార్ అందజేసిన జిల్లా కలెక్టర్





విశాఖపట్నం, (విజయభాను న్యూస్): అమేయ వంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని బాలబాలికలు చిన్నతనం నుండే అన్ని రంగాలలో రాణించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్.ఏ. మల్లికార్జున పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన కుమారి అమేయకు ప్రధాని తరపున ఆమెకు అవార్డును అందజేశారు. విశాఖపట్నంకు చెందిన కుమారి లగుడు అమేయ ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్- 2021 అవార్డును అందుకున్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడి

అమేయను ప్రశంసించారు. ఈ సందర్భంగా

తరువాయి 2లో..

# మంత్రి అవంతీ క్యాంపు కార్యాలయం లో సుభాష్ చంద్రబోస్ జయంతి

భీమునిపట్నం : భారతదేశ స్వతంత్ర సమరయోధుడు భారతీయులకు స్వేచ్ఛ స్వతంత్రం ని తీసుకురావడానికి తన ప్రాణాలు సైతం పణంగా పెట్టిన మహావీరుడు సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా మంత్రి అవంతి క్యాంపు కార్యాలయం లో భీమిలి పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లిపిల్లి నర్సింగరావు ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూల మాలలతో నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో భీమిలి జీవీఎంసీ 3వ వార్డు వై సి పి నాయకులు భాగం గోపాల్ రావు , మైలపల్లి లక్ష్మణరావు, కదిరి ఎల్లాజీ, వాసుపల్లి ఎల్లాజీరావు (రంగ ).చెల్లూరి గౌరినాయుడు, అనపర్తి ప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు.

## కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు



భీమునిపట్నం : స్థానిక చిన్నబజారులో ఉన్న కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ ఆధ్వర్యంలో 47వ ఉచిత హోమియో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపులో 100 మంది కి ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఉచితముగా హోమియో మందులు అందజేశారు .ఈ మెడికల్ క్యాంపు కోవిడ్ 19, నిబంధనల ప్రకారం మాస్క్ ధరించి మెడికల్ క్యాంపునకు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు టి.జగన్నాధరావు, టి.జె మోహన్ .ఫౌండేషన్ ప్రతినిధులు కె.ఎస్.ఎన్ మూర్తి, కె.చంద్రశేఖర్, కె.వి భానోజీరావు, కె.శ్రీనివాసరావు, ఫౌండేషన్ సభ్యులు అశోక్, వి.శ్రీనివాసరావు,ఎం.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కై నిధులివ్వాలని ఎంపి కి వినతి



*కోట ఉరట్ల వైస్ ఎంపీపీ -2 చెక్కా సుజాత, తదితరులు*

విశాఖపట్నం జిల్లా (కోట ఉరట్ల) : అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు బి.వి.సత్యవతి ని మర్యాద పూర్వకంగా అనకాపల్లి లోని వారి క్యాంపు ఆఫీసులో కోట ఉరట్ల మండలం వైస్ ఎంపీపీ-2 చెక్కా సుజాత కలసి అభినందనలు తెలిపారు.సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు ,జల్లూరు మాజీ సర్పంచ్ పారుపల్లి. శ్రీను, సీహెచ్ శివ, వార్డు సభ్యులు మంగరాజు, వైస్సార్సీపీ నాయకులు, పి.ఈశ్వర్రావు, సీహెచ్.రాజుబాబు, పెద్దాడ అప్పారావు, మొదలగు వారు కల కలసి సమస్యలు పై వినతి పత్రం సమర్పించారు. ఎంపీ సత్యవతి వారి సమస్యలను విని సానుకూలంగా స్పందించారని ఆమె విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

## బి జే పి మండలం అధ్యక్షురాలు శీరపు రామలక్ష్మి ఆధ్వర్యంలో బాలికల దినోత్సవం

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : బాలికల దినోత్సవం సందర్భంగా "బాలికలు బావి తరానికి వెలుగులు" అనే నినాదం నిజం చేస్తూ తగరపువలస పరిధిలో సంతపేట, గొల్లవీధి అంగనవాడి కేంద్రాల్లో మరియు ప్రాథమిక పాఠశాల్లో బి జే పి మండలం అధ్యక్షురాలు శీరపు. రామలక్ష్మి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామలక్ష్మి బాలబాలికలకు స్వీట్లు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆడపిల్ల ఇంటికి దీపం ఇల్లాలు అన్నట్లుగా పాఠశాలల్లో బాలికల చేరికలు పాఠశాలకే దివిటలు అని అన్నారు. బాలికల కోసం కేంద్ర ప్రభుత్వం సుకన్య సమృద్ధి యోజన పథకం, మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ మరెన్నో పథకాలు అందుబాటులో ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వ పథకాలు బాలికలకు ఎంతో ఉపయోగకరం గా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు శీరపు. గోవిందరావు, సెక్రటరీ రిక్క మంగవేణి, రేఖ కరుణ ధరణి, గుజ్జు నర్సుబాయి, భార్గవ్ తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ త్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవం

ద్వారకానగర్ : ద్వారకా నగర్ శంకర మఠం ప్రాంగణంలో విశాఖ నగర శ్రీ మారుతి నాదస్వరం డోలు కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సాంప్రదాయ రీతిలో శ్రీ త్యాగరాజస్వామి వారి ఆరాధన ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది ముందుగా శ్రీ త్యాగరాజస్వామివారి చిత్రపటంతో తిరువీధి మహోత్సవం జరిపి వేదికలో ప్రత్యేకపూజలు నిర్వహించడమైనది ఈ కార్యక్రమాన్ని శంకరమఠం కార్యదర్శి అచ్యుతరామయ్య జ్యోతిని వెలిగించి ప్రారంభించారు అనంతరం ఆయన ప్రసంగిస్తూ శ్రీ త్యాగరాజ స్వామివారి సంకీర్తనలతో ఆధ్యాత్మిక చింతనతో పాటు మానసిక చైతన్యం కలుగుతుందన్నారు సభాధ్యక్షులుగా వ్యవహరించిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ మాట్లాడుతూ ఈ సృష్టిలో నిర్వహించే హిందూ సాంప్రదాయ వైదిక కార్యక్రమాలకు నాదస్వరానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని తెలిపారు శ్రీ త్యాగరాజస్వామి ఆరాధన ఉత్సవంలో పాల్గొన్న కళాకారులను ప్రశంసించారు శ్రీకాకుళానికి చెందిన సిహెచ్ సింహాచలం భీమారావు వారి బృందం నాదస్వర కచేరి మరియు శ్రీకాళహస్తికి చెందిన కే దుర్గాప్రసాద్ నాదస్వరం తమిళనాడు ప్రాంతానికి చెందిన డోలు కళాకారులు శివరామ గణేషన్ వారి బృందం నాదస్వర కచేరి ఆద్యంతం కళాకారుల హృదయాలను ఆకట్టుకుంది శ్రీ త్యాగరాజ స్వామి వారి ఆరాధన ఉత్సవ సందర్భంగా నాదస్వర విద్వాంసులు జిల్లెల్ల శ్రీనివాస్ దంపతులు డోలు విద్వాంసులు జి సింహాచలం దంపతులను ఘనంగా సన్మానించడం అయినది ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అధ్యక్షులు ఎల్ కృష్ణ కార్యదర్శి కే సింహాచలం కోశాధికారి పి బంగారయ్య సీనియర్ నాదస్వర కళాకారులు జి శ్రీమన్నారాయణ జీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అమర్ అన్నపై సత్యదేవుని అశీస్సులు ఎల్లప్పుడు ఉండాలి

***యూనివర్సిటీ వైసిపి స్టూడింట్ యూనియన్ జనరల్ సెక్రటరీ గొన్నాలి***



పరవాడ (విజయభాను న్యూస్): అనకాపల్లి శాసనసభ్యులు గుడివాడ అమర్ నాధ్ పై అన్నవరం సత్యదేవుని అశీస్సులు ఎల్లప్పుడూపుష్కలంగా ఉండాలానీ ఎయు వైయస్ అర్ యస్ యు గొన్న హేమచంద్ నాయుడు అన్నారు. ఇటీవలే జరిగిన అమర్ అన్న జన్మదినం సందర్భంగా ఆంధ్ర యునివర్సిటీ వై.సి.పి. స్టూడెంట్ యూనియన్ జెనరల్ సెక్రేటరి స్వర్గీయ జి.బి . నాయుడు తనయడు గొన్న హేమ చంద్ నాయుడు తన బృందం తో కలసి అనకాపల్లి శాసనసభ్యులు గుడివాడ అమర్నాధ్ ని కలసి శనివారం అయన పుట్టిన రోజు సందర్భంగా అన్నవరం లో ప్రత్యేక పూజలు చేయించిన అక్షింతలు మరియు ఆ సత్యదేవుని దివ్య ప్రసాదం అందజేసారు.

ఆ సత్య దేవుని ఆసిస్సులు అమర్ అన్నయ్య పై యెల్లప్పుడూ వుండాలని మరియు ఇటువంటి మరిన్ని పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని ఆ భగవంతుని ఆశిస్సు లు అమర్నాధ్ పై యెల్లవేళల వుండాలని మనస్ఫూర్థిగా కొరుకుంటున్నానని మీడియా పరంగా గొన్న హేమ చంద్ నాయుడు తెలియజేసారు.అలాగే రాష్ట్ర ముఖ్యముఖ్య మంత్రివర్యులు వై.ఎస్.జగన్ మొహానరెఢి అనకాపల్లి శాసనసభ్యులు గుడివాడ అమర్నద్ కి అనకాపల్లి పార్లమెంటరి వై .సి పి జిల్లా పార్టీ అధ్యక్షులుగా నియమించిన సందర్బంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్ . జగన్మొహానరెడ్డికి గొన్న హేమ చంద్ నాయుడు ప్రత్యేక ధన్యవాదాలు మీడియా పరంగా తెలియజేసారు.

**మొదటి పేజీ తరువాయి**

# కేంద్ర శాఖల కార్యదర్శులతో ఏపీ బృందం భేటీ

ఇదే నిదర్శనం. ఈ పరిస్థితిని మార్చడానికి సహకరించాలి.

?2014 జూన్ నుంచి 2015 మార్చి 31 వరకు రెవెన్యూ లోటు రూ.16,078.76 కోట్లని కాగ్ (కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్) నిర్ధారించింది. అయితే కేంద్ర ప్రభుత్వం ప్రామాణిక వ్యయం పేరిట కొత్త పద్ధతి తీసుకొచ్చి రెవెన్యూ లోటును రూ.4,117.89 కోట్లకు పరిమితం చేసింది. 2014-15లో చెల్లించాల్సిన బిల్లులు, ఇతర బకాయిలను పరిగణనలోకి తీసుకుంటే రెవెన్యూ లోటు రూ.22,948.76 కోట్లకు చేరింది. కాబట్టి రెవెన్యూ లోటు కింద రావాల్సిన రూ.18,830.87 కోట్లను చెల్లించి ఆదుకోవాలి. విభజన తర్వాత కేంద్రం ఆదేశాల మేరకు తెలంగాణకు 2014 జూన్ 2 నుంచి 2017 జూన్ 10 వరకు ఏపీ జెన్‌కో ద్వారా విద్యుత్ సరఫరా చేశాం. ఇందుకు రూ.6,284 కోట్లను విద్యుత్ చార్జీల రూపంలో తెలంగాణ ఏపీకి చెల్లించాలి. రాష్ట్ర విద్యుత్ సంస్థలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నేపథ్యంలో.. ఆ బిల్లులను చెల్లించేలా తెలంగాణ సర్కార్‌కు తగిన ఆదేశాలు ఇవ్వాలి. జాతీయ ఆహార భద్రత చట్టం లబ్ధిదారుల గుర్తింపులో హేతుబద్ధత లోపించడంతో రాష్ట్రం తీవ్ర సమస్యలు ఎదుర్కొంటోంది. దీని వల్ల రాష్ట్రంలో అదనంగా 56 లక్షల మందికి రాష్ట్ర ప్రభుత్వమే పీడీఎస్ ద్వారా రేషన్ అందిస్తోంది. దీని వల్ల అదనపు భారం పడుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారిపై సమగ్రమైన పరిశీలన చేసి, ఎక్కువ మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చాలి.

కరోనా మహమ్మారి ప్రభావం వల్ల దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిన పెట్టేందుకు ఎఫ్ఆర్‌బీఎం చట్టం ప్రకారం రూ.42,472 కోట్ల మేర రుణాలు పొందే వెసులుబాటు కల్పించాలి.

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి ఇచ్చిన సైట్ క్లియరెన్స్‌ను రెన్యువల్ చేయాలి. వైఎస్సార్ కడప జిల్లాలో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు మెకాన్ సంస్థ నివేదిక వీలైనంత త్వరగా అందేలా చూడాలి. ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థకు గనులను వేగంగా కేటాయిస్తే.. రాయలసీమ ప్రజల చిరకాల స్వప్నం సాకారమవుతుంది.

కాగా రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలపై ఇటీవలే ప్రధానమంత్రి నరేంద్రమోదీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కలిసిన విషయం తెలిసిందే. అనంతరం సమస్యల పరిష్కారానికి కార్యదర్శులతో ప్రధాని మోదీ కమిటీ ఏర్పాటు చేశారు.

## బాలబాలికలు అన్ని రంగాలలో రాణించాలి

కలెక్టరు మాట్లాడుతూ 2021 సంవత్సరానికి దేశం మొత్తం నుండి 32 మందిలో ఈ అవార్డుకు ఎంపిక అయిన వారిలో ఆంధ్రప్రదేశ్ రాష్టానికి చెందిన బాలిక అమేయ శాస్త్రీయ నృత్య కళాకారిణి గా ఈ అవార్డుకు ఎంపికయ్యారని తెలిపారు. ప్రతి సంవత్సరం ఆగస్టులో బాలబాలికల నుండి దరఖాస్తులు స్వీకరిస్తారని, వివిధ రంగాలలో ప్రతిభ కనబరచిన బాలబాలికలు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 13 ఏళ్ళ అమేయ శ్రీ సత్యసాయి విద్యా విహార్‌కి లో 9 వ తరగతి చదువుతున్నది. కలెక్టరేట్ లో

NIC, నందు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అమేయ ప్రధానితో సంభాషించారు. ప్రధాని అడిగిన దానికి బదులిస్తూ భారతీయ శాస్త్రీయ నృత్య రూపాలను కొత్త శిఖరాలకు తీసుకెళ్లాలని, ప్రపంచ నలుమూలల మన కళలు సంస్కృతి చాటి చెప్పాలని భవిష్యత్తు తరాలకు ఈ విద్యను అందించేందుకు ప్రయత్నం చేస్తానని తెలిపింది. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మరియు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రీయ బాల పురస్కార గ్రహీతలతో ఈ సందర్భంగా కేంద్ర మహిళా శిశు అభివృద్ధి శాఖ మంత్రి స్మృతి జుబిన్ ఇరానీ కూడా పాల్గొన్నారు. అవార్డు గ్రహీతలు ప్రతి సంవత్సరం రిపబ్లిక్ డే పరేడ్‌లో కూడా పాల్గొంటారు. అయితే, దేశంలోని కోవిడ్ -19 పరిస్థితుల దృష్ట్యా, గత 2 సంవత్సరాల నుండి న్యూఢిల్లీలో అవార్డు వేడుకను నిర్వహించడం సాధ్యం కాలేదు. సంవత్సరానికి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులను ప్రధానమంత్రి డిజిటల్‌గా బ్లాక్ చైన్ టెక్నాలజీని ఉపయోగించి అందించారు దేశంలో ఇది మొదటిసారి. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎం.సీతా మహాలక్ష్మి, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎ.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్ వ్యాక్సినేషన్ లేదా నెగెటివ్ సర్టిఫికెట్ ఉంటేనే తిరుమలకు అనుమతి

తిరుమల / తిరుపతి (విజయభాను న్యూస్) : తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులు వ్యాక్సినేషన్ సర్టిఫికేట్ కానీ, దర్శనానికి 48 గంటల ముందు చేసుకున్న ఆర్‌టిపిసిఆర్ పరీక్ష నెగిటివ్ సర్టిఫికేట్ కానీ తప్పనిసరిగా తీసుకురావాలని టిటిడి మరోకసారి భక్తులకు తెలిపింది. ఇదివరకే టిటిడి ఈ విషయాన్ని పలు మార్లు తెలియజేసిన విషయం విదితమే. పలువురు భక్తులునెగిటివ్ సర్టిఫికేట్ లేకుండా స్వామివారి దర్శనం కోసం వస్తుండడంతో అలిపిరి చెక్ పాయింట్ వద్ద సిబ్బంది తనిఖీ చేసి వెనక్కు పంపుతున్నారు. దీనివలన అనేక భక్తులు ఇబ్బందికి గురి అవుతున్నారు. ఇటీవల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోవిడ్ - 19 మూడవ వేవ్ ఒమిక్రాన్ రూపంలో దేశ వ్యాప్తంగా విస్తరిస్తున్న నేపథ్యంలో హెచ్చరికలు జారీ చేసింది. ఖచ్చితంగా వ్యాక్సినేషన్ సర్టిఫికేట్ లేదా దర్శనానికి 48 గంటల ముందు చేసుకున్న ఆర్‌టిపిసిఆర్ పరీక్ష నెగిటివ్ సర్టిఫికేట్‌ను అలిపిరి చెక్ పాయింట్ వద్ద చూపించిన వారిని మాత్రమే తిరుమలకు అనుమతిస్తారు. కావున భక్తులు తమ ఆరోగ్యం, అదేవిధంగా టిటిడి ఉద్యోగుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని టిటిడికి సహకరించాలని కోరడమైనది.

## రానున్న వేసవి దృష్ట్యా విద్యుత్ సమస్యల పై వార్డులో పర్యటించిన గంకల

*- సమస్యల పరిష్కరానికై 'గుడ్ మార్నింగ్ గంకల'*



కంచరపాలెం (విజయభాను న్యూస్) : విశాఖ ఉత్తర నియోజకవర్గం 48వ వార్డ్ కార్పొరేటర్,జీవీఎంసీ బీజేపీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు వార్డులో గల విద్యుత్ సమస్యల పై సోమవారం నాడు వార్డులో గల నీలకంఠ నగర్,శివలింగ పురం,పల్నాటి కాలనీ,న్యూ శ్రీనివాసనగర్ లో సంబంధిత ఎలక్ట్రికల్ అధికారులతో పర్యటించారు.ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు మాట్లాడుతూ సమస్యల పరిష్కరానికై ఏర్పాటు చేసిన 'గుడ్ మార్నింగ్ గంకల' కార్యక్రమంలో భాగంగా విద్యుత్ సమస్య పై గ్రామ ప్రజలు నుంచి పిర్యాదు అందిందని,రానున్న వేసవి దృష్టిలో ఉంచుకొని వాల్టెజ్ సమస్యలు రాకుండా ఉండెందుకు ట్రాన్స్ఫర్మర్ ఏర్పాటు చేయమని,ఎక్కడా లో ఓల్టేజ్ సమస్య రాకుండా చూసుకోవాలని, అవసరమైన చోట కరెంట్ లైన్లు మార్చాలని,హెచ్చు తగ్గులు లేకుండా నిరంతరం కరంటు సరఫరా చేయాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళారు.ఈ సందర్భంగా వార్డ్ స్థాయిలో విద్యుత్ సమస్య లేకుండా కృషి చేస్తామని, అవసరమైన చోట మెటీరియల్ మంజూరు చేస్తామని ఉన్నతాధికారులు ఆయనకు తెలియజేసారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు గంకలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎలక్టికల్ అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# యువశక్తే టి డి పి కి పట్టుకొమ్మలు

## నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో భీమిలి ఇంచార్జ్ కోరాడ రాజబాబు



భీమునిపట్నం : టి డీ పి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి, ప్రస్తుత శాసన మండలి సభ్యులు నారా లోకేష్ 39వ జన్మదిన వేడుకలు భీమిలి నియోజకవర్గంలో నారా లోకేష్ యువజన ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా తగరపువలస జంక్షన్ లో పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు విగ్రహానికి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, సీనియర్ నాయకులు గాడు అప్పలనాయుడు సంయుక్తంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తగరపువలస జంక్షన్, భీమిలి మెయిన్ రోడ్డు మీదుగా బయలుదేరిన బైక్ ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నియోజకవర్గ ఇంచార్జ్ కోరాడ రాజబాబు భీమిలి పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు సమక్షంలో నారా లోకేష్ బాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కోరాడ రాజబాబు మాట్లాడుతూ రానున్నరోజుల్లో టి డీ పి రాష్ట్ర, రాజకీయాల్లో నారా లోకేష్ ప్రధానభూమిక పోషించనున్నారని చెప్పారు. అందరూ కలసికట్టుగా పనిచేసి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ మెజారిటీతో గెలవాలని అన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి పాలయిందని అన్నారు. పేద ధనిక అని తేడా లేకుండా ప్రతీ వర్గం కూడా ఎప్పుడు ఎన్నికలు జరుగుతాయా, ఎప్పుడు అధికారంలోకి వచ్చి ఈ రాష్ట్రం బాగుపడుతుందా. అనే ఆలోచనలో ఉన్నారని కోరాడ రాజబాబు అన్నారు. జిల్లాలో పర్యాటకమంత్రి ఉన్నా ఒక్క పర్యాటక ప్రాజెక్ట్ కూడా తేలేదని అన్నారు. వైసీపీ పాలనలో పర్యాటకం కుంటిపడిందని విమర్శించారు. ఉన్నవి పడగొట్టడం తప్ప కొత్తగా ఒక్క అభివృద్ధి కార్యక్రమం అయినా చేయలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు

సీనియర్ నాయకులు గాడు అప్పలనాయుడు, జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి డి.ఏ.ఎన్.రాజు, మాజీ జెడ్పిటిసి శరగడ అప్పారావు, లోకేష్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు తుపాకుల సంతోష్ రాజ్, దౌలపల్లి హరీష్, 1వ వార్డు అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, నాయకులు కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వరావు, మారోజు సంజీవకుమార్, కనకల అప్పలనాయుడు, పిల్లా రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ఇంజినీర్ల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

## - ఎం పి ఎంవివి కి వినతిపత్రం సమర్పించిన - ఆల్ ఇండియా రైల్వే ఇంజనీర్స్ ఫెడరేషన్

## - కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి తీసుకు వెళతానని ఎంపీ హామీ



విశాఖపట్నం ( విజయభాను న్యూస్): ఆల్ ఇండియా రైల్వే ఇంజనీర్స్ ఫెడరేషన్ యొక్క బ్యానర్‌లో ఉన్న ఈస్ట్ కోస్ట్ రైల్వే ఇంజనీర్స్ అసోసియేషన్ సభ్యులు సోమవారం లా సన్స్ బే కాలనీ లో గల విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ సత్యనారాయణ ను క్యాంప్ కార్యాలయం లో కలిసి తమ సమస్యలను వివరించి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి తీసుకు వెళ్లాలని కోరారు. అనంతరం వారు విశాఖపట్నం రైల్వే ఇంజనీర్ల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలపై చర్చించారు.(సాంకేతిక పర్యవేక్షకులు). డిగ్రీ, డిప్లొమా ఇంజినీరింగ్ అర్హతతో భారతీయ రైల్వేలో సీనియర్ సెక్షన్ ఇంజినీర్లు (ఎస్ఎస్ఈ), జూనియర్ ఇంజినీర్లు (జేఈ)గా పనిచేస్తున్నారని, 3 దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురవుతున్నామని వాపోయారు. 4h పే కమీషన్ వరకు, భారతీయ రైల్వేలలోని అన్ని వర్గాలలో ఎస్ ఎస్ ఈ యొక్క చెల్లింపు నిర్మాణం అత్యధికంగా ఉందన్నారు. 5 పేకమీషన్‌లో, కొన్ని కేడర్‌ల వేతన నిర్మాణాలు అప్‌గ్రేడ్ చేయబడ్డాయి మరియు వాటితో సమానంగా ఉంచబడ్డాయి, ఆ తర్వాత 6h & 7వ వేతన కమీషన్‌లలో, అనేక క్యాడర్‌ల వేతన నిర్మాణాలు మరింత అప్‌గ్రేడ్ చేయబడ్డాయి మరియు అదనపు విధులు, బాధ్యతలు లేదా అర్హతలు లేకుండా ఇంజనీర్లకు పైన ఉంచబడ్డాయి. అంతేకాకుండా, ఆ కేడర్లు నాన్-సేఫ్టీ & నాన్-టెక్నికల్ వర్గాలకు చెందినవి. భద్రతా వర్గానికి చెందిన ఈ ఇంజనీర్లు విస్మరించబడ్డారు మరియు కొత్త టెక్నాలజీని ప్రవేశపెట్టడం వల్ల వారి విధులు & బాధ్యతలు విపరీతంగా పెరిగినప్పటికీ వారి వేతన నిర్మాణం ఎప్పుడూ అప్‌గ్రేడ్ కాలేదు అన్నారు. ఫణి, హుద్‌హుద్, ఫైలిన్, అంఫాన్, అలాగే కోవిడ్-19 మహమ్మారి మొదలైన ప్రకృతి వైపరీత్యాల సమయంలో, వారు ఎటువంటి కారణాలు లేకుండా రైలు కదలికలను పునరుద్ధరించడానికి పగలు మరియు రాత్రి అవిశ్రాంతంగా శ్రమించారాన్నరు. ఇంతకుముందు రైల్వే బోర్డు %బాజు% కోసం అధిక వేతనాలను ప్రతిపాదించిందని గుర్తు చేశారు. 2009లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎక్స్‌పెండిచర్స్ (DoE)కి అకౌంట్స్ సిబ్బందితో సమానమైన ఇతర క్యాడర్‌లతో. కానీ ప్రతిపాదన ఖరారు కాలేదు అన్నారు. 12 సంవత్సరాల తర్వాత, SSE\T & ఇతరులకు ఎటువంటి ఆర్థికపరమైన చిక్కులు లేకుండా రైల్వేల ఖాతాల సిబ్బందితో సమానంగా వేతన నిర్మాణం యొక్క కొత్త ప్రతిపాదన గత నెలలో ప్రారంభించబడింది %డ% ఆమోదం కోసం DoE కి పంపబడింది అని తెలిపారు.

ప్రస్తుతం, రైల్వే బోర్డు 2021 డిసెంబర్ 1వ వారంలో డిఓఇ చేసిన ప్రశ్నలకు ప్రత్యుత్తరాన్ని సమర్పించింది మరియు ప్రతిపాదనను ఇంకా డిఓఇ ఆమోదించలేదు అని తెలిపారు. ఇందుకు స్పందించిన ఎంపీ గారు మాట్లాడుతూ సమస్యలను పరిష్కారం చేయడానికి కృషి చేస్తా అన్నారు. వెంటనే కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి తీసుకు వెళతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు శ్రీనివాసరావు, మోహన్ రావు, రాజేంద్ర కుమార్,శ్రీ రాములు శర్మ,పరశు రామ్ తదితరులు వున్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరించిన అనాధ బాలలు



మధురవాడ : అనాధ బాలలకు అరుదైన గౌరవం అందించారు జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు. మధురవాడ లో గల కృప సాధన అనాధ ఆశ్రమం లో టీం తారక్ ట్రస్ట్ క్యాలెండర్ ను ఆవిష్కరించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఎలాంటి గుర్తింపు లేని ఆశ్రమ పిల్లల చేత విశాఖపట్నం టీం తారక్ ట్రస్ట్ సభ్యులు ఓలేటి శ్రావణ్ ఆధ్వర్యంలో 2022 కు సంబంధించిన క్యాలెండర్ ను ఆవిష్కరణ చేయించారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ ఒక మంచి ఆలోచనతో ట్రస్ట్ ను ఏర్పాటు చేసి, అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, ఈ విధంగా వినూత్నంగా ఆలోచించి అనాధ పిల్లల చేత ఆవిష్కరణ చేయించడం శుభపరిణామం అని అన్నారు. ఓలేటి శ్రావణ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా అనేక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అనంతరం ఆశ్రమంలో గల పిల్లలకు పెన్సిళ్లు, బిస్కెట్లు, చాక్లెట్ లు పంపిణీ చేశారు కార్యక్రమంలో లెంక సురేష్, తిరుపతి సాయి కుమార్, నాగిశెట్టి సురేంద్ర తదితలు పాల్గున్నారు.

# రోడ్డు విస్తరణ నిర్వాసితులకు న్యాయం చేయాలి

అచ్చుతాపురం (విజయభాను న్యూస్ ) : మండలంలో గల అచ్యుతాపురం ,మోసయ్యపేట సెంటర్ రోడ్డు వెడల్పు నిమిత్తం దుకాణ సముదాయాలు, ఇల్లు, స్థలాలు కోల్పోతున్న వారికి 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని నిర్వాసితుల సంఘం నాయకులు ఆర్. రాము డిమాండ్ చేశారు . సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేసి వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భంగా నిర్వాసితుల సంఘం నాయకులు రాము మాట్లాడుతూ అనకాపల్లి ఆర్ డి ఓ ఈ నెల 12న నిర్వాసితులు అభ్యంతరాలుంటే తెలియజేయమని తెలియజేశారు, నిర్వాసితులు అందరూ వారి అభ్యంతరాలు అనకాపల్లి ఆర్డీవో కి రాతపూర్వకంగా తెలియజేసినా పట్టించుకోకుండా బలవంతంగా చెక్కులు తీసుకోవాలని ఒత్తిడి తెస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం పెంచి నిర్వాసితులకు న్యాయం చేయాలని లేనియెడల అందరూ రోడ్డున పడతారన్నారు. వెంటనే అధికారులు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం పెంచాలని, నిర్వాసితులతో కమిటీ వేసి చర్చలు జరిపి అందరూ ఆమోదం తెలిపిన తర్వాత నష్టపరిహారం ప్రకటించాలని, షాపులు, ఇల్లు, భూములు కోల్పోతున్న వారందరికీ పునరావాసం ఇవ్వాలని, షాపులో అద్దెకున్న వారికి, వీధి వ్యాపారులకు ప్యాకేజీ ఇవ్వాలని కోరారు.



# శృంగవరం గ్రామంలో షార్ట్ సర్క్యూట్తో ఇల్లు దగ్ధం...

అన్నవరం : విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమయిన ఘటన ఆదివారం తూర్పు గోదావరిజిల్లా రౌతులపూడి మండల పరిధిలోని శృంగవరం గ్రామంలో చోటుచేసుకుంది.బాధితుల వివరాల మేరకు.. కోన త్రిమూర్తులు కుటుంబం ఇంటిలో నిద్రిస్తుండగా తెల్లవారుజామున ప్రమాదవశాత్తు షాట్ సర్క్యూట్ జరిగి ఇల్లు దగ్ధమైంది. ఇల్లు కాలిపోవడంతో కుటుంబ సభ్యులు కేకలు వినిపించి గ్రామస్తులు వచ్చే లోపులో ఇల్లు మొత్తం దగ్ధం అయిపోయింది సుమారు ఆస్తినష్టం మూడు లక్షలు ఉండొచ్చని బాధితుల తెలిపారు. ఆ ఇంటిలో ఒక బీరువా బియ్యం,గ్యాస్ స్టవ్,బంగారు,వ్యక్తిగత నగదు పూర్తిస్థాయిలో కాలి బూడిదయ్యాయి.

ఇంటిలో మిగిలిన వస్తువులు కూడా కొన్ని పూర్తిగా, కొన్ని పాక్షికంగా కాలిబూడిదయ్యాయి. ఈ ప్రమాదంలో కుటుంబంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. త్రిమూర్తులు భార్య, కుమార్తె ఉన్నారు. మూడు లక్షల రూపాయల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలంటూ.. బాధితులు పత్రికా ముఖంగా వేడుకున్నారు.

# అమ్మవంటి ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని పరిరక్షించుకుంటాం

## -ఏయూలో దళిత,గిరిజన, బీసీ, మైనారిటీలకు సమున్నత గౌరవం కల్పిస్తున్నారు

## - విశ్వవిద్యాలయంపై బుదరజల్లే ప్రయత్నాలు మారుకోవాలి

## - వ్యక్తిగత ప్రయోజనాలకోసం అర్ధరహిత వ్యాఖ్యలు సరికాదు




ఆంధ్రవిశ్వదవిద్యాలయం : ఆంధ్రవిశ్వదవిద్యాలయంలో దళిత, గిరిజన, మైనారిటీ, బీసీలకు సమున్నత గౌరవాన్ని కల్పిస్తూ అధికారులు పరిపాలన సాగిస్తున్నారని ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆచార్యులు ముక్తకంటంతో నినదించారు. దీనిని చూసి ఓర్వలేక కొంతమంది విశ్రాంత ఆచార్యులు ఉద్దేశ పూర్వకంగా విశ్వవిద్యాలయంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని, వీటిని తామంగా ముక్తఖంతంతో ఖండిస్తున్నామన్నారు. సోమవారం ఉదయం ఏయూ ప్లాటినం జూబ్లీ సమావేశ మందిరంలో ఏయూ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే విలేకరుల సమావేశంలో విద్యా విభాగాధిపతి ఆచార్య టి.షారోన్ రాజు పాల్గొని ప్రసంగించారు. విశ్వవిద్యాలయం తమకు తల్లివంటిదన్నారు. మహనీయులు నిర్మించిన ఈ వ్యవస్థను కించ పరచే విధంగా, అప్రతిష్టపాలుచేసే దిశగా పనిచేస్తున్న శక్తులను ఎదుర్కొంటామన్నారు.విశ్వవిద్యాలయంలో పనిచేసి, లబ్ధిపొంది, పదవీ విరమణ చేసిన కొంత మంది ఆచార్యులు వ్యక్తిగత ప్రయోజనాలకోసం విశ్వవిద్యాలయంపైన, ఆచార్యులపైన బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, దీనిని తక్షణమే మానుకోవాలని హెచ్చరించారు.దళిత సంఘాల పేరుతో, దళితుడిననే పేరు చెప్పుకుని వీరు ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని ఇది నిజమైన దళితులను అవమానించడమేనన్నారు. ఏయూ 28 మందికిపైగా దళిత, గిరిజన, బీసీ, మైనారిటీలు అత్యున్నతమైన రెక్టార్‌గా, పాలక మండలి సభ్యులుగా, డీన్‌లుగా విభిన్న ఉన్నత పదవులను సమర్ధవంతంగా నిర్వహించడం దళిత అభివృద్ధికి నిదర్శనం కాదా అని ప్రశ్నించారు. వీటిని బయటకు చెప్పకుండా కేవలం తన వ్యక్తిగత ప్రయోజనాలే లక్ష్యంగా వీరు పనిచేస్తున్నానే విషయం అందరూ గమనించాలని సూచించారు. వీరి కుహనా ఆందోళనలకు, బ్లాక్‌మెయిల్‌కు పాల్పడటానికి ఆచార్య జాన్ రెక్టార్ పదవిని ఆశించడమే కారణం. అదే కోవలో ఆరేటి మహేష్ ఉద్యోగాన్ని ఆశించి, నిబంధనలకు అనుగుణంగా అది సాధ్యం కాకపోవడంతో ఇటువంటి దిగజారుడు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దీనిని దళిత సంఘాలు, నగర ప్రజలంతా గమనించాలని తెలపారు. విశ్వవిద్యాలయంలో జరుగుతున్న ఆందోళనలకు వ్యక్తిగత ఆక్కస్సు కారణం.

హిందీ విభాగాధిపతి ఆచార్య ఎన్.సత్యనారాయణ మాట్లాడుతూ కోవిడ్ విపత్తు సమయంలో సైతం ఎంతో సమర్ధంగా అంతర్జాతీయ ప్రమాణాలతో విశ్వవిద్యాలయాన్ని నిర్వహిస్తున్న పాలకులను సమర్ధిస్తూ, ప్రోత్సహించాల్సిన తరుణంలో వారిపై ఇష్టారాజ్యంగా మాట్లాడటం, విశ్వవిద్యాలయంపై దుష్ప్రచారం చేయడం కొందరు పదవీ విరమణ చేసిన ఆచార్యులు పనిగా పెట్టుకున్నారన్నారు. ముఖ్యంగా వర్సిటీ నుంచి పదవీ విరమణ చేసిన ఆచార్య కె.జాన్ గతంలో విశ్వవిద్యాలయం నుంచి సస్పెండైన విషయం మరువరాదన్నారు. విభాగ ఆచార్యులపై దాడి చేయడం, స్కాలర్స్‌ను వేధించడం, సహ ఆచార్యులపై బెదిరింపులు చేయడం పరిపాటిగా మార్చుకున్నారన్నారు. ప్రశాంతమైన విశ్వవిద్యాలయంలో ఆచార్య కె.జాన్ అసాంఘిక శక్తులకు ఆశ్రయం కల్పిస్తూ వర్సిటీ ప్రశాంతతకు, ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారన్నారు. ఆచార్య కె.జాన్‌పై వివిధ సందర్భాలలో పలువురు విశ్రాంత న్యాయమూర్తులతో విచారణలు జరిపించడం,వారంతా ఆయన విధానాన్ని తప్పుపడుతూ నివేదికలు ఇవ్వడం జరిగిందన్నారు. తాజాగా లోకాయుక్తకు ఆయనపై వచ్చిన ఫిర్యాదులను విచారణ జరిపి, నివేదిక ఇవ్వాలని ఏయూ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. అదే విధంగా ఎస్సీ అని చెప్పుకుంటున్న ఆచార్య కె.జాన్ అసలు ఎస్సీ కాదని, బీసీ సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అనే విషయం అందరూ తెలుసుకోవాలన్నారు. గతంలో ఆచార్య కె.జాన్‌ను ప్రస్తుత పాలకులే ఏయూ సోషల్ ఎక్స్‌క్లూజన్ ఇంక్లూజివ్ సెంటర్ డైరెక్టర్‌గా సైతం నియమించిన విషయం మరువరాదన్నారు. ఆచార్య జాన్ చేస్తున్న దుశ్చర్యలను తామంతా ఖండిస్తున్నామన్నారు.

కొంత మంది సంఘ విద్రోహక శక్తులను వెనక పెట్టుకుని విశ్వవిద్యాలయం ప్రశాంతతను, ప్రతిష్టను భంగం కలిగించే లక్ష్యంగా ఆయన చేస్తున్న వ్యాఖ్యలను, చర్యలను తామంగా ముక్తఖంటంలో ఖండిస్తున్నామన్నారు. విశ్వవిద్యాలయంలో ఆయన గదిని ఖాళీ చేయడం తామంతా స్వాగతిస్తున్నామన్నారు. విశ్వవిద్యాలయంలో దళితులకు గతంలో లేని విధంగా ప్రోత్సాహం, తోడ్పాటు సంపూర్ణంగా విశ్వవిద్యాలయం పాలకులు అందిస్తున్నారన్నారు. అదే విధంగా దళిత విద్యార్థి, పరిశోధక, ఉద్యోగులంతా విశ్వవిద్యాల అభివృద్ధికి, వికాసానికి నిరంతరం పనిచేస్తామని, భాగస్వాములు అవుతాయని స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయం అభివృద్ధికి విఘాతపరచే శక్తులను అడ్డుకుంటామని తెలిపారు.

కార్యక్రమంలో ఆచార్య కె.బసవయ్య, ఆచార్య కె.వెంకటేశ్వర్లు, ఆచార్య కె. ఏడుకొండలు,ఆచార్య టి.సుబ్బారాయుడు, ఆచార్య ఎన్.ఏ.డి పాల్, ఆచార్య పి.సుబ్బారావు, డాక్టర్ జి.శాంతారావు, డాక్టర్ ఎం.కళ్యాణ్,రాజ్‌కుమార్, బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి పార్టీ కేంద్రంలో ఘనంగా పరిటాల రవి వర్ధంతి వేడుకలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్): తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర మాజి కార్మిక శాఖ మంత్రివర్యులు కీ,,శే,, పరిటాల రవీంద్ర 17వ వర్ధంతి కార్యక్రమాన్ని విశాఖ జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు, పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పరిటాల రవీంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించడం జరిగింది. పేద బడుగు ప్రజల సంక్షేమం కోసం జీవితాన్ని ధారపోసిన ప్రజలకు తెలుగుదేశం పార్టీకి చేసిన సేవను స్మరించుకొని నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనితగారు, విశాఖ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పాశర్లప్రసాద్, మీడియా కో ఆర్డినేటర్ ఎల్లపు శ్రీనివాసరావు, సర్వసిద్ధి అనంతలక్ష్మి,సారిపల్లి మహేష్, కోనేటి సురేష్, బొట్ట పరదేశి యాదవ్, కృష్ణ,పీలా ఉమా రాణి, మొదలగు వారు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం



అచ్యుతాపురం (విజయభాను న్యూస్ ) : మండలంలో మల్లవరం మండల పరిషత్ ప్రాధమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పట్నాల రేఖ అధ్వర్యంలో సోమవారం బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం బాలికల సంరక్షణ కోసం, విద్య కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని, గ్రామములో ఉన్న బాలికలు చదువుకొని అత్యున్నత స్థాయికి ఎదగాలని కోరారు . ఈ సందర్భంగా విద్యార్థులతో డ్రాయింగ్, క్విజ్, గేమ్స్ నిర్వహించి అనంతరం స్వీట్స్, బహుమతులు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో సహా ఉపాధ్యాయురాలు ఝాన్సీ , విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆడ పిల్లల సాధికారతతోనే అభివృద్ధి

## : సీఆర్పీఎఫ్ రూరల్ జిల్లా కన్వీనర్ డాక్టర్. బాక లవకుశ



అరకులోయ విజయభాను న్యూ స్ : జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం(సీఆర్పీఎఫ్) రూరల్ జిల్లా కన్వీనర్ డాక్టర్ బాక లవకుశ సోమవారం కోవిడ్ నిబంధనలు పాటిస్తూ నందివలస ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన బాల్య వివాహ నిర్మూలన చట్టంపై అవగాహనా సదస్సు నిర్వహించారు, ఈ సదస్సును ఉద్దేశించి బాల్య వివాహాలను రూపుమాపేందుకు కార్యక్రమాలు,దీనికి సంబంధించిన చట్టాలుపై అవగాహన పాఠ్యాంశాలు మాదిరిగా మొట్ట మొదట తరగతి గది నుండి ప్రారంభిస్తే వారి పరిణతితో జీవితాలను పూల బాటలో నడవగలరని అన్నారు,బాల్య వివాహాలకు దూరంగా ఉంటూ బాలికలు జాతికి గర్వ కారణంగా అభివృద్ధి పథంలో దూసుకుపోయే విధంగా అడుగులు వేయాలన్నారు,సాధికారత లక్ష్యంగా విద్య,క్రీడలు,నైపుణ్యాభివృద్ధి,సైన్స్,టెక్నాలజీ తదితర రంగాల్లో పూర్తి పట్టును సాధించి అభివృద్ధి వైపు బాలికలు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు,అనంతరం బాల్య వివాహ చట్టంపై కొన్ని ప్రశ్నలను వేస్తూ వాటికి చిరునవ్వులు చిందిస్తూ చక్కని సమాధానాలు చెప్పించే ప్రయత్నం చేయడం బాలికలను ఆనంద పరవశుల్ని చేసింది. చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం(సీఆర్పీఎఫ్) మండల కన్వీనర్ కొర్రా ప్రసన్న కుమార్ మాట్లాడుతూ తమ ఫోరం నిర్విరామంగా జిల్లాలోని అన్ని శాఖల అధికారుల సమన్వయంతో బాల్య వివాహాలు నిలుపుదల,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు తనదైన శైలిలో ముందుకు వెళ్లి చక్కని బాలల హక్కుల పరిరక్షణ సంస్థగా గుర్తింపు పొందుతుండడం గర్వంగా ఉందన్నారు, అనంతరం బాలికలకు కేక్ , మిఠాయులతో ఆనందపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి. మచ్చులమ్మ, జి. మహాలక్ష్మి, పి. దమయి పి. అప్పలస్వామి డి. రాజు తదితరులు పాల్గొన్నారు.

# వినతి పత్రం

భీమునిపట్నం : జీవీఎంసీ మేయర్ హరివెంకట కుమారి ని 1వ వార్డ్ కార్పొరేటర్ .అక్కరమాని పద్మావతి రామునాయుడు కలిసి భీమిలి జోన్ ఒకటవ వార్డ్ లో ఉన్న సమస్యలు వివరించి వాటి పై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు.

# విజయభాను సంపాదకీయం

## భారీ పోరుకు... బూస్టర్

దేశంలో పెరుగుతున్న ఒమిక్రాన్ కేసులు... జాగ్రత్తలపై ఎప్పటికప్పుడు కేంద్ర ఆదేశాలు... ప్రపంచ వ్యాప్తంగా మళ్ళీ ఎక్కువవుతున్న భయాలు... వీటన్నిటి మధ్య ప్రధాని మోదీ శనివారం రాత్రి జాతిని ఉద్దేశించి చేసిన కొత్త టీకా విధాన ప్రకటన నైతిక స్థైర్యాన్ని నింపవచ్చు. నియమిత రెండు డోసులే కాక, అదనపు మూడో డోస్‌ను బూస్టర్ డోస్‌గా ఇవ్వాలంటూ కొద్ది రోజులుగా దేశమంతటా చర్చోపచర్చలు జరుగుతున్న నేపథ్యంలో ప్రధాని చేసిన ఆ ప్రకటన- క్రిస్మస్ హెల్త్‌గిఫ్ట్. భారత్ బయోటెక్ సంస్థ తయారీ కోవాగ్జిన్ టీకాను 12 ఏళ్ళు పైబడ్డవారికి వేయవచ్చంటూ డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా అనుమతించిన కాసేపటికే మోదీ ఈ ప్రకటన చేయడం గమనార్హం. నూటికి 50 మందిలో టీకా రోగనిరోధకతను ఒమిక్రాన్ తోసిపుచ్చినట్టు దేశంలో ప్రాథమిక డేటా. అందుకే, బూస్టర్‌డోస్‌లు, టీనేజర్లకు టీకాలతో కరోనాపై పోరాటపటిమనీ, పరిధినీ పెంచడం స్వాగతించాలి. పెద్దనోట్ల రద్దు ప్రకటన నాటి నుంచి చీకటి పడ్డాక మోదీ జాతిని ఉద్దేశించి ప్రసంగించనున్నారంటే, ఒక విధమైన ఉత్కంఠ! ఒమిక్రాన్ కేసులు, లాక్డౌన్ పుకార్ల మధ్య శనివారమూ అదే పరిస్థితి. చివరకు మోదీ 15-18 ఏళ్ళ మధ్యవయసు పిల్లలకు టీకాలు, ఫ్రంట్‌లైన్ వర్కర్లు- ఆరోగ్య సంరక్షణ వర్కర్లు %--% తీవ్ర అనారోగ్య సమస్యలున్న 60 ఏళ్ళు పైబడ్డ పెద్దలకు 'ముందు జాగ్రత్త డోస్' (ప్రపంచమంతా బూస్టర్ అంటున్న మూడో డోస్)లు జనవరి నుంచి ఇస్తామనేసరికి హమ్మయ్య అని ఊపిరి పీల్చుకున్నారు. ఇప్పటికే కాస్తంత ఆలస్యమైందని కొందరు అంటున్నా, కనీసం ఒమిక్రాన్ వేళ ధైర్యమిచ్చే ప్రకటన చేశారనే భావన కలిగింది. ప్రస్తుతం దేశంలో నెలకి 30 కోట్ల పైగా (కోవిషీల్డ్ 25-27 కోట్లు, కోవాగ్జిన్ 5-6 కోట్లు) డోస్‌లు ఉత్పత్తవుతున్నాయి. రాష్ట్రాల వద్ద 18 కోట్ల డోసులు నిల్వ ఉన్నాయట. 11 రాష్ట్రాల్లో దేశ సగటు కన్నా తక్కువగా టీకాకరణ జరుగుతోంది. తాజా ప్రకటనతో నాలుగు వారాల తేడాతో వేసే రెండు డోసుల కోవాగ్జిన్ టీకా, మూడు డోసుల డీఎన్‌ఏ ఆధారిత టీకా జైకోవ్%--%డి... ఈ రెండిటికీ మనదేశంలో 12 ఏళ్ళు పైబడ్డవారికి వాడేందుకు అనుమతి ఉన్నట్టయింది. జైడస్ క్యాడిలా తయారీ జైకోవ్%--%డికి ఆగస్టులోనే భారత్‌లో అనుమతి లభించింది. అదింకా మార్కెట్‌లోకి రాలేదు. అంటే, దాదాపు ఏడాదిగా విపణిలో ఉన్న కోవాగ్జిన్ ఒక్కటే మన టీనేజర్లకు శరణ్యం. అటు జైకోవ్%--%డి విషయంలో కానీ, ఇటు కోవాగ్జిన్ విషయంలో కానీ ఈ నిర్ణీత వయసు వారిపై ఆయా టీకాల సామర్థ్యంపైనా, సురక్షితమేనా అన్నదానిపైనా సరైన పరిశోధన పత్రాలు లేవు. బాహాటంగా సమాచారమూ లేదు. తయారీ సంస్థల పత్రికా ప్రకటనలే ప్రజలకు ఆధారం కావడం విచిత్రం. నిజానికి, 2 ఏళ్ళు పైబడిన పిల్లలకు సంబంధించిన డేటాను భారత్ బయోటెక్, 12 ఏళ్ళు పైబడిన వారి డేటాను జైడస్ క్యాడిలా సమర్పించాయి. కానీ, 15 %--% 18 ఏళ్ళ మధ్యవయస్కులకే టీకాలు పరిమితం చేస్తూ మోదీ ప్రకటనకు కారణాలేమిటో తెలియదు. నిజానికి, ప్రపంచవ్యాప్తంగా అనేక వర్ధమాన దేశాల్లో సరఫరా సరిగ్గా లేదు. టీకాల కొరత ఉంది. పైపెచ్చు పిల్లలకూ, టీనేజర్లకూ కరోనా తీవ్రంగా వచ్చే అవకాశం తక్కువనీ, అత్యధిక రిస్కున్నవారికి సైతం అన్ని దేశాల్లో టీకాకరణ పూర్తి కాలేదనీ ప్రపంచ ఆరోగ్య సంస్థ డిసెంబర్ 22న కూడా పేర్కొంది. అందుకే, అర్హులైన వయోజనులందరికీ టీకాలు వేయడం పూర్తయ్యే దాకా భారత్‌లో టీనేజర్లకు ఓకే చెప్పరని భావించారు. ప్రభుత్వ విధానానికి మార్గదర్శనం చేస్తున్న శాస్త్రవేత్తలు సైతం పదే పదే సమావేశమైనా, బాహాటంగా ఏమీ చెప్పలేదు. ఎట్టకేలకు ప్రధానే స్వయంగా కొత్త నిర్ణయం ప్రకటించే ఘనత తీసుకున్నారు. టీకాల సరఫరా సమృద్ధిగా ఉన్న అమెరికా, బ్రిటన్ లాంటి దేశాలు ఇప్పటికే పసిపిల్లలకూ, టీనేజర్లకూ టీకాలు వేసేస్తున్నాయి. మన దేశ తాజా కోవిడ్ టీకా విధానంపై అది సహజంగానే ప్రభావం చూపింది. ఆ మాటకొస్తే, ఐరోపాలోని అనేక దేశాలతో పాటు కెనడా, బహ్రాయిన్, ఇజ్రాయెల్, ఒమన్, సౌదీ అరేబియా, ఈజిప్ట్, చైనా లాంటివి కూడా ఇప్పటికే 12 ఏళ్ళ లోపు వారికి టీకాలకు ఓకే అనేశాయి.

భారత్‌లో వయోజనుల్లో 40 శాతం మందికి (38 కోట్ల మందికి) పూర్తిగా టీకాలేయడం అవనే లేదు. అందుకే, వేగంగా వ్యాపిస్తున్న ఒమిక్రాన్ వేరియంట్, ఇప్పటికీ తొలగిపోని డెల్టా వేరియంట్ ముప్పు నేపథ్యంలో -18 ఏళ్ళ లోపు వారి కన్నా వయోజనులకే మరింత రిస్కుంది అనేది మరో వాదన. మొత్తం మీద టీకాకరణలో కొత్త దశలోకి కొత్త ఏడాది అడుగిడనున్నాం.

## పెదబొడ్డేపల్లి లో నూతన మున్సిపల్ కార్యాలయ పనులు

### నూతన కార్యాలయం వద్ద పనులను పర్యవేక్షిస్తున్న చైర్పర్సన్ ఆదిలక్ష్మి ఇంజనీర్లు




విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్యాలయ నూతన భవనాన్ని ఎట్టకేలకు పెద్ద బొడ్డేపల్లి లోని 12 వార్డులో ఖాళీగా ఉన్న భవనంలోనికి మార్చేందుకు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. దీన్ని అమలుచేసే విధంగా చర్యలు వేగవంతం అవుతున్నాయి. దీంట్లో భాగంగా సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి ,ఇంజనీర్లు, మున్సిపల్ అధికారులు అక్కడ జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. వేగవంతంగా పనులు జరుగుతున్నాయి. అక్కడ ఎవరెవరికి ఏ యే గదులు కేటాయించాలి అనే విషయమై నిర్ణయం తీసుకున్నారు.

కార్యాలయ పరిపాలనకు, చైర్పర్సన్ కు, కమిషనర్కు ఎక్కడ కేటాయించాలి, విజిటర్స్ కు ఇబ్బంది లేకుండా, పార్కింగ్ ఏరియా తదితర ప్రాంతాల పై దృష్టి పెట్టారు. త్రాగునీరు, మరుగుదొడ్లు, అత్యవసరంగా ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు కూడా చేశారు.అనంతరం ఆమె 11 వ వార్డు థెరీసా కాలనీలో ఎస్సీ కాంపోనెంట్ నిధులతో ఏర్పాటు చేసిన పనులను. పరిశీలన చేసారు.అక్కడ వార్డు కౌన్సిలర్ రత్నం పాల్గొన్నారు.

## ఎస్.ఆర్.కె గవర్నమెంట్ ఆర్ట్స్ కళాశాలలో

# జాతీయ బాలికా దినోత్సవం

యానాం : స్థానిక ఎస్.ఆర్.కె. గవర్నమెంట్ ఆర్ట్స్ కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో జాతీయ బాలికాదినోత్సవం సందర్భంగా గూగుల్ మీట్ వేదికగా ఆన్లైన్ సదస్సును నిర్వహించారు. ప్రధాన వక్త ఎన్.ఎస్.ఎస్. రీజనల్ కోఆర్డినేటర్ చింతపల్లి సుధాకర్ మాట్లాడుతూ సమాజం బాలికల పట్ల వివక్ష చూపించడం ఎంతో అనాగరిక చర్య అని తెలిపారు. స్త్రీలు కూడా పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణించగలరని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వరుగు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఆడపిల్లలేని ఇల్లు చందమామ లేని ఆకాశం వంటిదని తెలిపారు. ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ టి. వెంకటస్వామి మాట్లాడుతూ స్త్రీలు అభివృద్ధి చెందాలంటే వ్యవస్థలో స్త్రీల పట్ల దృక్పథం మారాలని, వారిని అన్ని రంగాలలో ముందుకు సాగేలా ప్రోత్సాహకరమైన వాతావరణాన్ని కల్పించాలని కోరారు. అనంతరం ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు బొల్లంరెడ్డి అఖిలజ్యోతి, పెదపాటి కృష్ణవేణి, యామిని సరస్వతి, వంటపాటి వీరేంద్ర యాదవ్ స్త్రీల హక్కులు, స్త్రీ స్వేచ్ఛ యొక్క ప్రాముఖ్యత పై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## సూఇజ్, పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే గొల్లపల్లి




యానాం : కేంద్రపాలిత ప్రాంతం యానం నియోజవర్గం శివారు ప్రాంతం సావిత్రి నగర్ మరియు టైడల్ లాక్ వద్ద భూమిపూజ చేసిన లిఎమ్మెల్యే గొల్లపల్లి.

ఈ కార్యక్రమానికి ప్రాంతీయ పరిపాలన అధికారి అమర్ శర్మ ,ప్రజా పనుల శాఖ అధికారి ఫకీర్ స్వామి, ఇతర సంఘాలకు చెందిన నాయకులు, పెద్దలు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లిఎమ్మెల్యే గొల్లపల్లిలి మాట్లాడుతూ శరవేగంగా ఈ పనులు పూర్తి చేయాలని, పనుల విషయంలో నాణ్యత లోపం లేకుండా చూడాలని అధికారులను కోరారు

# ఇగ్నో కోర్సులు ఇప్పుడు ఆన్ లైన్లో

విశాఖపట్నం : ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) జనవరి 2022 సెషన్ నుండి ఎన్నో ఆన్లైన్ కోర్సుల్ని అందుబాటులోకి తెచ్చింది. వీటిలో ఏఐసిటిఇ గుర్తింపు ఉన్న ఎంబీఏ, యూజిసి గుర్తింపు ఉన్న పిజి కోర్సులు- ఇంగ్లీషు, హిందీ, జర్నలిజం, గ్రామీణాభివృద్ధి, గాంధీ అధ్యయనం మొదలయినవి, కంప్యూటర్ అప్లికేషన్సు (బిసిఏ), కామర్సు (బికాం), లైబ్రరీ సైన్సు, టూరిజం స్టడీస్ (బిటిఎస్), సోషల్ వర్క్ మొదలయిన డిగ్రీ కోర్సులు ఇప్పుడు పూర్తిగా ఆన్లైన్ మాధ్యమంలో అందిబాటులోకి వచ్చాయి. ఈ ఆన్లైన్ కోర్సులన్నిటికి పాఠ్యాంశాలు, బోధన, మూల్యాంకనం పూర్తిగా అంతర్జాల మాధ్యమంగానే ఉంటాయి. విద్యార్థులు ఏ అధ్యయన కేంద్రాలకు వెళ్లే అవసరం లేకుండా ఇంటివద్దనుండే ప్రభుత్వ గుర్తింపు ఉన్న ఉన్నత విద్యా కోర్సులు చేసే వీలుంది. వీటికోసం ప్రత్యేక ఆన్లైన్ లింకుద్వారా అడ్మిషన్లు తీసుకోవాలి.

https://ignouiop.samarth.edu.in ఈ ఆన్లైన్ కోర్సుల్లో అడ్మిషన్లు తీసుకున్నవారికి ఇగ్నో వర్చువల్ క్లాస్ రూం, ఇ-జ్ఞాన్ కోశ్, జ్ఞాన్ దర్శన్, జ్ఞాన్ ధార, జ్ఞాన్ వాణి, ఇంకా ఇ-లైబ్రరీ తదితర సేవలద్వారా పాఠ్యాంశాల్ని బోధిస్తారు. కరోనా మహమ్మారి కేసులు విశృంఖలంగా పెరుగుతున్న ఈ కఠిన పరిస్థితుల్లో ఇంటివద్దనుండే ఉన్నత విద్య పొందాలనుకునే వారికి ఈ కోర్సులు ఎంతగానో ఉపకరిస్తాయి. మరిన్ని వివరాలకు ఎంవిపి కాలనీ లో ఉన్న ఇగ్నో ప్రాంతీయకేంద్రాన్ని గానీ, ఇగ్నో వెబ్ సైట్ గానీ సంపదించవచ్చు.

## కవి సమయం

### జీవితం - ఒక గమ్యం

జీవితం ఒక గమ్యం రా...
నడచిన కొలచి యెక్కువరా...
పరుగులు దీసే పయనంరా...
వెళ్ళిన కొలది యెంతోరా...
అడవులలో మానవులున్నా...
కొండల్లో నివసిస్తున్నా...
కాలం మానవ జీవనరా...
నడవడి మానవధర్మమురా...
బతికుంటే బలుసాకన్నారు పెద్దలు
అలగనీ...
లక్ష్య సాధన కాదంటామా?
కడలి ప్రయాణం మానేస్తామా?
గాలివోడలు వద్దంటామా?
శత్రువు నెదిరిస్తాము సరిహద్దుల్లో...
మనిషికి నడుపును జ్ఞానం రా...
మానవా.... నీ... మహనియ్యతినీ...
ఆరోగ్యం మనిషికిరా...
ముసలితనం కాదురా...
మహాభాగ్యంగా...
మోయుమురా...

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు

## పంచాంగం

| మాసం : మార్గశిర; తిథి : అష్టమి తె.3.05; చిత్త ఉ. 8.29 ప.వ.1.49ల 3.21 | మంగళవారం 25-01-2022 |
|---|---|

a **మేషం** : సామాజిక కార్య క్రమాల పట్ల ఆసక్తితో వ్యవహరిస్తారు. కళ, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. క్రీడలు, పోటీల్లో రాణిస్తారు. ప్రముఖులతో పరిచ యాలు పెంచుకుంటారు. రాజకీయ వ్యక్తులకు చికాకులు తప్పవు. b **వృషభం** : నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. స్పెక్యులేషన్ కలిసివచ్చును. మీ లక్ష్యసాధనకు ప్రముఖులు, ప్రభుత్వ అధికారుల సహకారం అందుతుంది. ఆత్మీయులతో ఉల్లాసంగా గడుపుతారు. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. అవివా హితులకు అనుకూలం. కొత్త పరిచ యాలు ఏర్పడతాయి. c **మిథునం** : ఇతరులపై ఆధార పడక స్వశక్తితోనే మీ పనులు పూర్తి చేసుకోవడం శ్రేయస్కరం. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. వాహనం నడుపుతున్నపుడు ఏకాగ్రత వహించండి. ఆత్మీయులకు ఒక ముఖ్య సమాచారం అందించడం వల్ల మీ గౌరవ ప్రతిష్టలు ఇనుమడిస్తాయి.e **కర్కాటకం** : వైద్య రంగంలో వారికి శ్రేయస్కరం. తలపెట్టిన పనులలో విఘ్నాలు, చీటికి మాటికి అసహనం ఎదుర్కొంటారు. విద్యా ర్థులలో నూతనోత్సాహం చోటు చేసు కుంటుంది. వాహన యోగం పొందు తారు. e **సింహం** : ఖర్చులు అధికంగా ఉంటాయి. వృత్తి, వ్యాపారాలకు సంబంధించిన ఒక నిర్ణయం తీసుకుంటారు. ఆడిటర్లకు విశ్రాంతి లభించును. రాబడికి మించిన ఖర్చులు పెరగడంతో ఒకింత ఆందోళనకు గురవు తారు. స్త్రీలకు కళాత్మక రంగాల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు. f**కన్య** : కుటుంబీకుస మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. మార్కెటింగ్ రంగాల్లో వారికి అనుకూలత. నిరుద్యోగులతు ఆశాజనకం. దైవ, శుభకార్యాల్లో చురుకుగా వ్యవహ రిస్తారు. స్త్రీలు కళాత్మక రంగాల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు. g **తుల** : ప్రేమికుల మధ్య అభిప్రాయభేదాలు తలెత్తవచ్చు. వాహన చోదకులు వాహనం నడుపునపుడు మెల కువ వహించండి. ఆత్మీయులతో విందులు, పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. వస్త్ర, బంగాలు, వెండి, లోహ, రత్న వ్యాపారస్తులకు పురోభివృద్ధి. ప్రముఖుల కల యిక ప్రయోజనకరంగా ఉంటుంది.h **వృశ్చికం** : స్త్రీలకు అపరిచిత వ్యక్తుల విషయంలో మెలకువ అవసకం. చేపట్టిన పనుల్లో విజయం సాధిస్తారు. ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారు లకు సంతృప్తి, పురోభివృద్ధి. భాగ స్వామి ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. వస్త్రాలు, వస్తువులు అమర్చు కుంటారు. 1**ధనుస్సు** : టెక్నికల్, ఎలక్ట్రానికల్ రంగా లలో బాగా అభివృద్ధి చెందు తారు. ఆత్మీయుల కోసం ధనం విరివిగా వ్యయం చేస్తారు. సన్నిహితుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. స్త్రీలకు విలువైన వస్తు వులు, ఆభరణాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లు సంతృప్తి, పురోభివృద్ధి. j**మకరం** : మీ ముఖ్యుల కోసం ధనం బాగా వెచ్చించవలసి వస్తుంది. నూతన దంపతులకు ఎడబాటు తప్పదు. ఉద్యోగస్తులు శ్రమకు తగిన ఫలితం పొందుతారు. మీ సంతానం మొండి వైఖరి మిమ్ములను చికాకు పరు స్తుంది. దూరపు బంధువుల ఆరోగ్య విషయంలో ఆందోళన చెందుతారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళుకువ అవసరం.నిర్మాణ పనులలో జాప్యం, అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. రావలసిన ధనం వాయిదా పడుట వల్ల ఆందోళనకు గురవ తారు.k **కుంభం** : నిరు ద్యోగులకు సదవకాశాలు లభిస్తాయి. మీ యత్నాలకు సన్నిహితులు అన్నివిధాలా సహకారం అందిస్తారు.

## సంకీర్తన

# విశ్వసిస్తేనే భగవద్దర్శనం



భగవంతుడు సాధు రక్షణార్థం, ధర్మ సంస్థాపనార్థం ఏ రూపంలోనైనా గోచరించగలడు. అదే భగవంతుని అవతార విశిష్టత. ఆయనను సంపూర్ణంగా విశ్వసించక పోతే బాధపడక తప్పదు. విశ్వసిస్తే ఆత్మగత సంబంధం ఏర్పడుతుంది. దేవుడి శక్తి మనలో నిండి ఉంటుంది. కనుక అప్పుడు ఎవరిలోనైనా దైవత్వం కనపడుతుంది. ఇలాంటి భావం అందరిలో ఏర్పడకపోవడానికి కారణం, దేవుడు లేడని కాదు మనకు దేవుడు కనపడాలన్న కోరిక బలంగా లేకపోవడం. కోరికలు మహారాజును కూడా కటిక పేదవాడిగా మార్చగలవు.

కనుక భక్తులు కోరికలకు దూరంగా భగవంతుడికి దగ్గరగా ఉండేం దుకు ప్రయత్నించాలి. మనకు అవసరమైనవన్నీ భగవంతుడే అడక్కుండా సమ కూరుస్తాడు. మనం కోరుకున్న కోరికలలో ఏవైనా తీర లేదంటే అవి మనకు మేలు చేయనివని దేవునికి అనిపించి ఉండాలి.

అందుకే పరమాత్మ మనకు అనుగ్రహించలేదని తెలుసుకోవాలి. ఈనాడు భగవంతుని గురించి వినడానికి ప్రజలు తండోపతండాలుగా వస్తున్నారు. అయినా వారిలోని అశాంతిని పారదోలు కోలేకుండా వున్నారు. ఎన్నో ఉపదేశాలు వింటున్నారు. ఎన్నో సేవాకార్యక్రమాలు వ్యక్తిగతంగా, సామాజిక పరంగా చేస్తున్నారు. అయినా వారిలో శాంతి లేదు.

వినడమొక్కటే సరిపోదు. భక్తితో భగవంతుడిని సేవించినప్పుడే బ్రతుకు పునీతమవుతుంది. మనః పూర్వకంగా భగవంతుణ్ణి ధ్యానించే వారికి అసంతృప్తి అనేది వుండదు. తన గురించి మనకెంత తెలుసునని ఆయన ఆలోచించడు, ఆయన కోసం మనమెంత తపిస్తున్నామనేదే ఆయన వీక్షణ. దేవుడు మన భక్తి విషయంలో సదా మేల్కొనేట్టుగా మన పూజలు వుండాలి. అంతేగానీ ఉన్నాడో లేడోనని పది మందిని పోగేసి మీమాంసలు చేయవద్దు. సంశయాత్ము లకు భగవంతుడు సందేహాస్పదుడే! దైవ కార్యా లకు వచ్చే విఘ్నాలను దైవమే పోగొట్టాలి. తన శక్తి పైన గాక పరమాత్మ శక్తి పైన ఆధారపడి జీవించే వాడు భక్తుడు. మూడవ నేత్రం ముక్కంటికే గాదు, మనుష్యులందరికీ ఉంది. అదే జ్ఞాన నేత్రం. ఎవరికి జ్ఞాననేత్రం తెరుచు కుంటుందో వారు గర్వాన్ని దగ్ధం చెయ్యగలరు.

సర్వం జ్ఞాన ప్లవే నైవ వృజినం సంతరిష్యసి జ్ఞానమనే తెప్పచే పాపరాశిని దాటగలవని శ్రీకృష్ణుడు గీతలో బోధించాడు. భగవంతుని యందు సంపూర్ణ విశ్వాసం వుంచిన వాడికి జగమంతా వెలుగులే!



## భీంపోలు గర్ల్స్ హై స్కూల్ లో
# జాతీయ బాలికా దినోత్సవం



అనంతగిరి, విజయభాను న్యూస్, : అనంతగిరి మండలం భీంపోలు పంచాయతీ భీంపోలు జి.టి.డబ్ల్యూ.ఏ. హెచ్. గర్ల్స్ హై స్కూల్ లో నేచర్ డైరెక్టర్ ఎస్.వికాస్ బాలరాజు ఆదేశాల మేరకు జాతీయ బాలికా దినోత్సవం జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వై.అప్పలస్వామి హెచ్.యం హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ బాలికలు అందరూ కూడా బాగా చదువుకొని ఉన్నతమైన ఆలోచనలు చేసి ఉన్నత లక్ష్యాలను సాధించడానికి ప్రతి ఒక్కరు బాగా చదువుకొని మంచి ఉజ్వల భవిష్యత్తును పొందాలని విద్యార్థులకు తెలియజేశారు.ఈ రోజుల్లో మహిళలు ఎంతో ముందు స్థాయిలో ఉన్నారని పురుషులతో పాటు సమానంగా అన్ని రంగాల్లో కూడా ఎన్నో విజయాలు అందుకుంటున్నారని ఆ విధంగా ప్రతి ఒక్కరి ఆలోచన చేసి దేశానికి మంచి పేరు తేవాలని కోరారు.నేచర్ మండల కో ఆర్డినేటర్ ఎం.ప్రసాద్ మాట్లాడుతూ 2008లో కేంద్ర మహిళా శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవాన్ని ప్రారంభించారని ఈ సంవత్సరం ఉజ్వల భవితకు బాలిక సాధికారత అనే నినాదాన్ని ఎంచుకున్నారని విద్య,ఆరోగ్యం లో ముందుం డాలని ఏజెన్సీ ప్రాంతంలో బాల్యవివాహాలు అరికట్టాలని తెలిపారు. భారతదేశంలో లింగపరమైన విచక్షణ కారణంగా గత 50 సంవత్సరాల్లో నాలుగు కోట్ల 5 లక్షల మంది ఆడశిశువులు కనుమరుగైనట్లు ఐక్యరాజ్యసమితి జననిధి సంస్థ రెండేళ్ల క్రితం వెల్లడించిందని చెప్పారు.15 నుండి 49 ఏళ్ల వయసు గల మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారని జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే తెలిపిందని చెప్పారు. ప్రధానమంత్రి కూడా భేటీ బచావో బేటి పడావో అని తెలిపారని ఆ విధంగా ప్రతి ఒక్కరూ ఆలోచన చేసి భారతదేశ గొప్పతనాన్ని చాటాలని అందుకు ప్రతి ఒక్కరూ బాగా చదువుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వి.కామేశ్వరి దేవి తెలుగు టీచర్, కె.రూపవతి వార్డెన్, మత్స్య రాజు పీఈటి,సి ఆర్ టి మల్లేశ్వరరావు,ఏ.కోటి, సి ఆర్ పి వి.ఆంజనేయులు ఆరోగ్య సిబ్బంది రమేష్ యం. పి. హెచ్. ఏ. జీ.అప్పలకొండ సి. హెచ్.ఓ, సి. ఆర్. వి.నాగలక్ష్మి సి. యం.హాజరయ్యారు.

## సమాజంలోమహిళలపై నెలకొన్న అసమానతలు
## తొలగించేందుకు అందరూ కలిసి కృషి చేయాలి

### పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మల్లీశ్వరి



అనంతగిరి విజయభాను న్యూస్ : జాతీయ బాలికా దినోత్సవాన్ని సోమవారం అనంతగిరి మండల కేంద్రం లో గల బాలికలఆశ్రమ పాఠశాలలో నేచర్ స్వచ్ఛంద సేవ సంస్థ మరియు పాఠశాల సిబ్బంది సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లు మల్లేశ్వరి మాట్లాడుతూ సమాజంలో బాలికల ఎదుర్కొంటున్నా అసమానతలపై ప్రజల్లో అవగాహన పెంచే లక్ష్యంతో పలు కార్యక్రమాలు చేపట్టారు. అనంతగిరి పంచాయతీ సర్పంచ్ సోమల రూతూ మాట్లాడుతూ ఆడపిల్ల అంటేనే ఒక సమస్యగా భావించడం కించపరిచేలా చూడటం ,అతిపెద్ద రుగ్మత ,విద్యా పోషకాహారం చట్టపరమైన హక్కులు వైద్య సంరక్షణ భద్రత బాల్యవివాహాలు ఇలా అనేక రంగాల్లో ఈ చిన్నచూపు కనిపిస్తూ ఉంటుంది .మరింత మెరుగైన భవితవ్యం కోసం బాలికలకు హక్కులు కల్పించాలి అని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన బేటీ బచావో బేటీ పడావో వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఆంధ్ర ప్రదేశ్ వారం రోజుల పాటు ఒక ఉత్సవంలా ఈ దినాన్ని జరుపుకుంటుంది. ఈ సందర్భంగా నేచర్ కమ్యూనిటీ మొబిలైజర్ రామ్మూర్తి మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం పెంచే చర్యలు ఆత్మరక్షణ వంటి విషయాల్లో విస్తృతంగా బాలికలకు వివరిస్తు ఆడపిల్ల పుట్టింది అంటే తన ఇంటి మహాలక్ష్మి పుట్టింది అని భావించే వారు ఇప్పుడు ఆడపిల్ల పుడితే భారం గా భావిస్తున్నారని, ప్రాచీన కాలం నుంచి ఆధునిక కాలం వరకు ఆడబిడ్డల మరణాలు చెట్ల పొదల్లో, మురికి కాలువలలో దర్శనమిస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం నేషనల్ డెవలప్మెంట్ మిషన్ పేరుతో గతంలో ఆడపిల్లలపై ప్రత్యేక దృష్టిసారించింది అందులో భాగంగానే స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2008 నుంచి ప్రతి ఏడాది జనవరి 24న భారత జాతీయ బాలిక దినోత్సవం నిర్వహిస్తుంది. కొత్తవలస బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ బాలికల నిజమైన అభివృద్ధి జరిగేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి .అందుకుగాను బడ్జెట్లో కేటాయింపులు పెంచాలి. ఆడపిల్లలకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించాలి. స్త్రీలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ప్రాధాన్యమిచ్చి వారి భద్రతకు భరోసా ఇవ్వాలి సమాజంలో బాలికల ఎదుర్కొన్న సమస్యల గురించి ప్రజల్లో అవగాహన పెంచాలి. అనారోగ్య సమస్యలు నివారణ అక్రమ రవాణా మొదలైన అంశాల మీద అవగాహన కార్యక్రమాలు ఏర్పరచాలి మహిళల పట్ల సమాజంలో గౌరవం హోదా పెంచేలా కార్యక్రమాలు చేపట్టాలి రకరకాలైన వివక్షలను దోపిడీని తొలగించాలి .శాస్త్ర సాంకేతిక, పరిశ్రమ ,రాజకీయ రంగాల్లో కీలక పాత్ర పోషించే అవకాశాలు కల్పించాలి .ఆర్థిక స్వేచ్ఛ ఉపాధి కల్పన కోసం బాలికల నైపుణ్యాన్ని మెరుగుపరచాలని బాలికలను ఉద్దేశిస్తూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో లో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు బేబీ మహాలక్ష్మి, సూర్యకాంతం, బేబీ, దేవుడమ్మ, సన్యాసమ్మ ,ఉమా మహేశ్వరి, సుమలత ,రత్నకుమారి, రామకృష్ణ ,సింహాచలం. పాత్రికేయులు విజయ్ కుమార్, నేచర్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నా భోజనాన్ని తనిఖీ చేసిన ఎంపిపి

మాకవరపాలెం : మాకవరపాలెం ఎంపిపి రుత్తల సత్యనారాయణ సోమవారం మండలంలోని శెట్టిపాలెం పాఠశాల సందర్శించి మధ్యాహ్నా భోజనాన్ని తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో మధ్యాహ్నా భోజనం చేశారు. గ్రామ సచివాలయం సందర్శించి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న విది విధానంను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## ఘాట్ రోడ్డు మృతుల
## కుటుంబాలకు పరామర్శ



కొయ్యూరు (విజయభాను న్యూస్) : ఇటీవల ఘాట్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొయ్యూరు మండలం చింతవానిపాలెం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తుల మృతి చెందిన కుటుంబాలను దివంగత నాయకులు లోకుల గాంధీ ఆశయ సాధనలో భాగంగా సోమావరం కొయ్యూరు మండలం బిజెపి కుటుంబ సభ్యులు చింతవానిపాలెం గ్రామం వచ్చి బాధిత కుటుంబీకులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని ఇవ్వడమే కాకుండా మా వంతు సహాయంగా ఒక కుటుంబానికి సుమారు 25 కిలోల బియ్యం, రూ.200 విలువ గల కూరగాయలు, ఏడు కుటుంబాలకు పంపిణీ చేశారు. అలాగే బాలరేవుల గ్రామంలో ఇటీవల కాలంలో సమయానికి సరైన వైద్యం అందక చనిపోయిన ఒకటిన్నర నెలల బాబు తల్లిదండ్రు లైన పాంగి సావిత్రి, సంతోష్‌లను వారి కుటుంబీకులకు కూడా పరామర్శించి వారికి ధైర్యం చెప్పి వారికి కూడా ఈ నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు మండలం బీజేపీ అధ్యక్షులు మురుకుర్తి అప్పలరాజు, బిజెపి జిల్లా గిరిజన మోర్చా నాయకులు రీమల చంద్ర రావు, అరిమెల రాజు, కొయ్యూరు మండలం బిజెపి నాయకులు శరభయ్య, గాలి దేవుడు, మండల ప్రధాన కార్యదర్శి కొరు నూకరాజు, మండల మహిళా అధ్యక్షురాలు మచ్చల మంగతల్లి, శంకర శివ కుమార్, ఎంపిటిసి కునిశెట్టి మల్లికార్జునరావు, గ్రామ పెద్దలు కూనిశెట్టి సోమరాజు, పొట్టయ్య, శేఖర్‌రావు, రమణ, బాల రేవుల గ్రామ పెద్దలు, మాజీ ఎంపిటిసి మొట్టడం కృష్ణ, గ్రామ వాలంటీర్ పాతునిశివ పాతుని శ్రీనురెడ్డి, లక్ష్మయ్య, పండమ్మ పాల్గన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో లోకుల గాంధీ సోదరుడు లోకుల చంద్ర, కిరణ్ పాల్గనడం సంతోషదాయకమని చెప్పారు.

## ఇద్దరు ట్రస్టు చైర్మన్లు భేటి



కొయ్యూరు : వ్యక్తిత్వంలో ఎవరికి అందని వ్యక్తులు, సహాయం చేయడంలో దానకర్ణులు, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో ఆపద్బాంధవులు. విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో స్వచ్ఛంద సేవ కార్యక్రమాల్లో మునిగితేలుతూ సామాజిక సేవ రంగమే తమ జీవిత పరమార్ధంగా భావిస్తూ ముందుకు సాగుతూ..సేవల్లో ఇద్దరికీ ఇద్దరే సాటి..వారిలో ఒకరు నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్, మన్య ప్రగతి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ చెట్టి వికాస్ ఆత్మీయ భేటీ జరిగింది. ఈ భేటీకి యొక్క ముఖ్య ఉద్దేశం నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికలాంగులకు అవసరమైన ఉపకరణాల పంపిణి కార్యక్రమం మరోమారు అరుకు నియోజకవర్గ ప్రాంతంలో చేపట్టాలని నేను సైతం శివ ప్రసాద్ మన్య ప్రగతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చెట్టి వికాస్ కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో నాటి కరోనా లాక్‌డౌన్ టైం మొదలు, ఏజెన్సీ మారుమూల ప్రాంతంలో సైతం నిరంతరంగా గిరి ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు తమ పౌండేషన్ల ద్వారా చేపట్టి, నేటికీ ప్రజలకు సేవా కార్యక్రమాలు ఉచితంగా అందిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా రెండవ దశలో కరోనా మహమ్మారి విలయ తాండవం చేస్తున్న ఈ క్లిష్టమైన పరిస్థితులలో మళ్ళీ తమ పౌండేషన్ల ద్వారా మానవతా దృక్పథంతో త్వరలోనే విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో కాయకష్టం చేసుకొని బ్రతికే పేద కుటుంబాలకు బియ్యం, కూరగాయాలు,నిత్యావసర సరుకులు, శానిటైజర్, మాస్కులు ఉచితంగా పంపిణీ చేయనున్నామని ఇరువురు కలిసి చర్చించి మీడియా ప్రతినిధులకు తెలిపారు.

## సర్కార్ అందిస్తున్న సబ్సిడినీ వినియోగించుకోండి

### - రావాడలో మినుమువిత్తనాలు పంపిణీ



పరవాడ (విజయభాను న్యూస్) : ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు రబీ సీజన్లో వరికి బదులుగా రైతులు ఆరుతడి పంటలు వేసుకునేలా ప్రోత్సహించాలని సూచించి యున్నారు. పెందుర్తి శాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజ్ సహకారంతో రావాడ గ్రామ ఆర్ బి కె పరిధిలోని రైతులకు 50 శాతం రాయితీపై మినుము విత్తనాలను పంపిణీ చేయడం జరిగినది.ఈ యొక్క కార్యక్రమంలో పరవాడ మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కోన రామారావు మాట్లాడుతూ రబీ సీజన్లో రైతులు అందరూ ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించారు .మండల వ్యవసాయాధికారి చంద్రావతి మాట్లాడుతూఈ యొక్క స్కీమ్ లో మినుము విత్తనాలు 50 శాతం రాయితీ తో పాటు హెక్టర్ ఒక్కంటికి స్ప్రిక్లర్స్ సెట్ 50 ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు రబీ సీజన్లో వరికి బదులుగా రైతులు ఆరుతడి పంటలు వేసుకునేలా ప్రోత్సహించాలని సూచించి యున్నారు. పెందుర్తి శాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజ్ గారి సహకారంతో రావాడ గ్రామ ఆర్ బి కె పరిధిలోని రైతులకు 50 శాతం రాయితీపై మినుము విత్తనాలను పంపిణీ చేయడం జరిగినది.ఈ యొక్క కార్యక్రమంలో పరవాడ మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కోన రామారావు మాట్లాడుతూ రబీ సీజన్లో రైతులు అందరూ ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించారు మండల వ్యవసాయాధికారి చంద్రావతి మాట్లాడుతూ ఈ యొక్క స్కీమ్ లో మినుము విత్తనాలు 50 శాతం రాయితీ తో పాటు హెక్టర్ ఒక్కంటికి స్ప్రిక్లర్స్ సెట్ 50 శాతం రాయితీపై ఇవ్వబడును అని చెప్పారు.ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు, రావాడ వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కె వి రాజు, ఎక్స్ ఎంపిటిసి రాజు, వి ఏ ఏ గౌతమి రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్రగాయాలు

### - ఒకరి పరిస్థితి విషమం



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : మండల కేంద్రం దేవరాపల్లికి సమీపంలోని అల్లిపురం వద్ద సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. వాలాబు ప్రాంతంలోని సరియ జలపాతాన్ని సందర్శించుకొని తమ సొంత గ్రామాలకు తిరిగి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో పెందుర్తి సమీపంలోని రాంపురం గ్రామానికి చెందిన బాలకృష్ణ (18 ) గోపాలపట్నం ప్రాంతానికి చెందిన రోహిత్ (17 )తీవ్ర గాయాల య్యాయి. బాలకృష్ణ తలకు తీవ్ర గాయాలు ఇవ్వడంతోపాటు అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో 108లో విశాఖ కేజీహెచ్ తరలించారు. పెదనందిపల్లి గ్రామంలో జరిగిన తీర్థాన్ని చూసి తిరిగివస్తుండగా ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలను తప్పించబోయి అదుపు తప్పి కింద పడిపోయారని స్థానికులు తెలిపారు. క్షతగాత్రులకు దేవరాపల్లి పి హెచ్ సి లో వైద్యాధికారి ఎస్ లలిత, స్టాఫ్ నర్స్ పూర్ణిమ ప్రథమ చికిత్స చేశారు.

## 73వ గణతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ
## కార్యక్రమాన్ని జయప్రదం చేయండి !



అరకులోయ విజయభాను న్యూస్ : కాంగ్రెస్ పార్టీ రాష్ట అరకు పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజానాథ్ ఆదేశాల మేరకు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరకు పార్లమెంట్ డిస్ట్రిక్ట్ ఇన్చార్జ్ శాంతకుమారి ఆధ్వర్యంలో అరకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జనవరి 26 బుధవారం ఉదయం 09:00 గం''లకు జరగబోయే 73 వ గణతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.ఈ యొక్క 73వ గణతంత్ర దినోత్సవ జండా ఆవిష్కరణ కార్యక్రమానికి అరకు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గం, జిల్లా, మండలాల అధ్యక్షులు ,అధ్యక్షురాలు పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థల అధ్యక్షులు మెంబర్స్ అభిమానులు గిరిజన ప్రజలు, యువత, మహిళ, నాయకులు తప్పకుండా హాజరు కావాలని, 73వ గణతంత్ర దినోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరరారు

## పెంచిన చెత్త పన్ను ఆస్తి పన్ను రద్దు చేయాలని పాదయాత్ర

గాజువాక : ( విజయ భాను న్యూస్): జీవీఎంసీ పెంచిన చెత్త పన్ను ఆస్తి పన్ను రద్దు చేయాలని కోరుతూ సిపిఎం శ్రేణులు పాదయాత్ర చేపట్టారు. 67వ వార్డు జోగా వాని పాలెంలో సిపిఎం పార్టీ గాజువాక జోన్ కార్యదర్శి ఎం రా బాబు, శాఖ కార్యదర్శి పీ లక్ష్మణ స్వామి, కే కిరీటం, కే సంతోషం వై.గోవిందు, కే. పి. కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవీఎంసీ పెంచిన చెత్త, ఆస్తి పన్ను వలన సామాన్యులకు ఆర్థికంగా నష్టం వస్తుందని, దీని వలన అనేక మంది ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆందోళన వ్యక్తం చేశారు. కరోనా వలన అనేకమందికి పనులు లేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని ఇటువంటి ఈ సమయంలో జీవీఎంసీ ప్రజలపై భారం పెంచడం మంచి పద్ధతి కాదని, పెంచిన ఆస్తిపన్ను, చెత్త పనులను వసూలు చేసే జీవోలను రద్దు చేయాలని లేనియెడల పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## టీనేజ్ అమ్మాయిల్లో థైరాయిడ్ సమస్య

ఇటీవల కాలంలో థైరాయిడ్ సమస్య ఎక్కువగా టీనేజ్ అమ్మాయిల్లో కనిపిస్తోంది. టీనేజ్‌లో ఉండగానే ఈ వ్యాధిని గుర్తించి తగిన పోషకాహారం, వైద్యుడు సూచించిన మందులు వాడినట్లయితే 40-50 సంవత్సరాల మధ్యకాలంలో వచ్చే రుతు సంబంధ వ్యాధుల నుండి రక్షించుకోవచ్చునని వైద్యులు సూచిస్తున్నారు. మానవ శరీరంలోని వినాళ గ్రంధులలో ఈ థైరాయిడ్ ఒక గ్రంథి. మన శరీర వ్యవస్థనంతటినీ మెదడు తన అదుపులో ఉంచుకుంటుంది. ఒక ప్రణాళిక ప్రకారం మెదడు తన దైనందిన కార్యక్రమాలను నిర్వహించేందుకు రెండు అత్యంత కీలకమైన వ్యవస్థలపై ఆధారపడుతుంది. అందులో ఒకటి నాడీ వ్యవస్థ. రెండవది వినాళ గ్రంథి వ్యవస్థ దీనినే ఎండోక్రైన్ వ్యవస్థ అంటారు. ఈ ఎండోక్రైన్ వ్యవస్థలో అతి ముఖ్యమైన గ్రంథి థైరాయిడ్ గ్రంథి. సాధారణంగా థైరాయిడ్ గ్రంథి రెండు గ్రంథుల సముదాయం. అవి థైరాయిడ్ గ్రంథి ఒకటి మరొకటి పేరా థైరాయిడ్ గ్రంథి. థైరాయిడ్ గ్రంథి తైరాక్టిన్, (టి 4), ట్రై అయిడో తైరోనిన్ (టి 3) అనే హార్మోన్లను విడుదల చేస్తుంది. పేరా థైరాయిడ్ గ్రంథి పేరా థైరాయిడ్ హార్మోన్‌ను విడుదల చేస్తుంది. కాల్షియం వినియోగాన్ని నియంత్రిస్తుంది. నేడు థైరాయిడ్ సమస్య ప్రతి ఆరుగురు మహిళల్లో ఒకరికి తప్పక ఉంటోందని సర్వేలు సూచిస్తున్నాయి.

వెనకటికాలంలో పోషకాహార ఫలితంగా ఎక్కువగా థైరా యిడ్ సమస్య ఉండేదికాదు. అయితే ఇటీవలకాలంలో ఈ థైరాయిడ్ గ్రంథి అస్తవ్యస్తంగా మారి ఆడవారు, చిన్న పిల్ల లలో ఎక్కువగా బాధపడటం మనం చూస్తున్నాం.

**వ్యాధికి మూలం** : శరీరంలో వ్యాధినిరోధక వ్యవస్థ మనల ను శరీరంలో రోగాలను వృద్ధిచేసే సూక్ష్మక్రిములనుండి రక్షి స్తుంది. అయితే రోగనిరోధకశక్తి తక్కువగా ఉండే అపరిపక్వ ఆహారాన్ని తీసుకోవడం వలన, విషతుల్యమైన ఆహారం శరీ రంలో పంపించడం వలన మనలో రోగ నిరోధక శక్తి నశించి. అంతర్గత వ్యతిరేకశక్తులు అధికం అయ్యాయి. కలుషితమైన నీరు తాగడం, ఆధునిక ఆహారపు అలవాట్లు, వాయుకాలుష్య వంటి ప్రాకృతిక అసహజాలవలన కూడా థైరాయిడ్ సమస్య లు అధికమవుతున్నాయి.చెట్లు నరికివేత ప్రక్రియతో ఆక్సిజన్ శాతం తగ్గిపోయి కార్బన్ డైయాక్సైడ్ శాతం వాతావరణంలో పెరిగిపోవడం కూడా ఈ సమస్యకు కారణం. ఇటీవల కాలం లో రోగాలను త్వరితగతిన తగ్గేందుకు కొన్నిరకాలైన మందు ల ప్రభావంతో థైరాయిడ్ సమస్య అధికమవుతోంది. అలాగే కొన్నిరకాలైన

ఎలర్జీకలి గించే ఆహారపదార్థాలను తెలియకుం డా తినేయడంతో జలుబు,తుమ్ములు,దగ్గు,ఆస్మా, చర్మంకమి లిపోవడం,జుట్టు రాలి పోవడం, కళ్లుమంటలు, దురద వంటి వ్యాధుల తీవ్రతను తొలిదశలోనే గుర్తించలేకపోవడం.

**మానసిక ఒత్తిడి** : ఆహారపుఅలవాట్లకు తోడుమనం నిత్యం అనేక సమస్యలతో సతమతం అవుతుంటాం. అధిక ఒత్తిడితో అనేకమానసిక రుగ్మతలకుగురవు తున్నాము. థైరాయిడ్ సమ స్యకు ఇది కూడా ఒక కారణంగా చెప్పవచ్చు. ఆర్థిక సమస్య లు, ఇంటి సమస్యలు, బైటి సమస్యలు ఇలా

ఉదయం లేచిన దగ్గరనుంచి రాత్రి పడుకోబోయేదాకా అనేక ఒత్తిళ్లకు గురవు తుంటాము. అయితే నేటి ఆధునిక కాలంలో మగవారి కన్నా ఆడవారిలోనే ఈ ఒత్తిడి శాతం అధికంగా ఉండటం గమనా ర్హం. ప్రతిరోజూఇంటిల్లిపాది చాకిరీచేసుకుంటూ తాను కూడా ఆఫీసుకు వెళ్లి మళ్లీ వచ్చీరాగానే

- (*తరువాయి రేపటి సంచికలో..*)




# గుడ్డు ఒక్కటే.. ఉపయోగాలెన్నో



కొంత మంది తమను తమూ ఎగ్ టేరియన్స్ గా చెప్పకుంటుంటారు. అందుకు కారణం వారు మాంసాహారం తీసుకోకపోయినా గుడ్డులో అధిక పోషకాలు ఉన్నందు వల్ల, గుడ్డును తినడానికి ఎక్కువగా ఇష్టపడటం వల్ల ఎగేటేరియన్లుగా ఫిక్స్ అయిపోతారు. అంతే కాకుండా గుడ్డును మాసాంహారం అంటారు. కానీ చాలా మంది శాకాహారంగా నే భావిస్తున్నారు కాబట్టే శాకాహారులు కూడా గుడ్డును తినడం మొదలు పెట్టేసారు. గుడ్డులో చెప్పుకోలేనన్ని ఆరోగ్యప్రయోజనాలు మెండుగా ఉన్నాయి. గుడ్డు మంచి పౌష్టికాహారం. చిన్నపిల్లలు మొదలుకొని, ముసలివారి వరకు డాక్టర్లు గుడ్డు తినమని చెబుతారు. కోడిగుడ్డు ఎదిగే పిల్లలకు చాలినన్ని ప్రొటీన్లను అందజేస్తుంది. పోష కాహారలేమితో బాధపడేవారిని రోజుకో గుడ్డు తినాల్సిందిగా వైద్యులు సలహాలిస్తుంటారు. గుడ్డులో పలురకాల లవణాలు, అరుదైన లవణాలతో పాటు ఫాస్పరస్, అయోడిన్, సెలీనియం, ఐరన్, జింక్‌లు ఉన్నాయి. ఇవన్నీ శరీరానికి మేలుచేసేవే. ప్రతి రోజూ గుడ్డు తినడం వల్ల గుండెజబ్బు వస్తుందని వేడిచేస్తుందనే భావన చాలా మందిలో ఉంటుంది. కానీ ఈ అభిప్రాయంలో వాస్తవం లేదు. వారంలో వారం రోజులు గుడ్డు తిన్నా కూడా దాని కారణంగా ఎటువంటి గుండెజబ్బులూ రావడానికి ఆస్కారం లేదని వైద్య నిపునులు అంటున్నారు. నిజానికి కొలెస్ట్రాల్ కారణంగా గుండె జబ్బులు తలెత్తుతాయి కానీ, కాలేయం కొలెస్ట్రాల్ ని ఉత్పత్తి చేయాలంటే ఆహారంలో హానికారక శాచురేటెడ్, ట్రాన్స్ ప్యాట్లు ఉన్నప్పుడే అది సాధ్యం అవుతుంది. నిజానికి గుడ్డు అనేక పోషకాల మిళితం. ఇందులో శరీరానికి అవసరమయ్యే అన్నీ కీలకమై విటమిన్లు, ఖనిజాలు, మేలు చేసే అన్ శాచురేటెడ్ కొవ్వులు, మాంసకృత్తులు లభిస్తాయి. బరువును కూడా తగ్గిస్తుంది. అలాఅని ఒక రోజుకు నాలుగు గుడ్లును తినడం మంచిది కాదు. గుడ్లను సరైన పద్ధతిలో ఉడికించి ఒక రోజుకు ఒకటి రెండు గుడ్లును తినవచ్చు. కాబట్టి గుడ్డువల్ల కొన్ని నిజాలతో పాటు..మరికొన్ని హెల్త్ బెనిఫిట్స్ గురించి తెలుసుకుందాం...

### *కోడి గుడ్డుతో ఉపయోగాలు...*

**1. గుడ్డు పౌష్టికాహారం:** శరీరానికి కావల్సిన పోషకాలన్నీ ఇందులో ఉంటాయి. ముఖ్యంగా 9 డిఫరెంట్ టైప్స్ అమినో ఆసిడ్స్ ఇందులో పుష్కలంగా ఉన్నాయి.

**2.బరువు తగ్గడానికి:** బరువు తగ్గేందుకు గుడ్డు పనికొస్తుంది. అందులో ఉన్న నాణ్యమైన ప్రొటీన్ల వల్ల గుడ్డు తీసుకోగానే కడుపు నిండినట్టుగా అవుతుంది. ఎక్కువ ఆహారం తీసుకోనివ్వదు... అందువల్ల పరిమిత ఆహారం తీసుకొని బరువును నియంత్రించుకోగలుగుతారు. గుడ్డు తక్కువ క్యాలరీలు శక్తిని ఇస్తుంది సాధారణ సైజు గుడ్డు 80 క్యాలరీలు శక్తిని అందిస్తుంది కాబట్టి డైటింగ్‌లో ఉన్నవారు కూడా గుడ్డును తీసుకోవచ్చు.

**3.కంటి ఆరోగ్యానికి:** కోడి గుడ్డు తింటే దృష్టికి ఎంతో మేలు కలుగుతుంది. రోజు గుడ్డు తినేవారికి ఐ సైట్ మరియు శుక్లాలు వచ్చే అవకాశం బాగా తగ్గుతుంది. గుడ్డులో విటమిన్-ఎ ప్రధానమైన జీవపోషకం. ఇది గుడ్డులోని పచ్చసొనలోనే అధికం. కంటి దోషాలు లేకుండా ఉండాలంటే జింక్, సెలీనియం, విటమిన్-ఇ ఇందులో అధికంగా ఉన్నాయి.

**4. పిల్లల పెరుగుదలకు:** పిల్లల పెరు గుదలకు మంచిది. పిల్ల మెడడుకు ఆరోగ్యాన్నిచ్చే పదార్థాలు గుడ్డులో ఉన్నాయి. గుడ్డుసొనలో 300 మైక్రోగ్రాములు కోలిన్ అనే పోషక పదార్థం ఉంది. ఇది మెదడు కణాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. మెదడులో సమాచార రవాణాన్ని మెరుగుపరుస్తుంది, మెదడు నుండి సంకేతాలు వేగంగా చేరవేయడంలో కూడా కోలిన్ ప్రాత్ర వహిస్తుసంది.

**5.మహిళల ఆరోగ్యానికి:** గుడ్డులో ఉన్న ఐరన్ శరీరం చాలా సులభంగా గ్రహిస్తుంది. అలా గ్రహించే రూపంలో ఐరన్ ఉన్నందున గుడ్డు గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఎంతో మేలు చేస్తుంది. స్త్రీలలో రొమ్ము క్యాన్సర్ రాకుండా కాపాడే శక్తి గుడ్డుకి ఉందని కొన్ని పరిశోధనల్లో తేలింది. ఇందులో క్యాల్షియం కంటే విటమిన్ డి ఎక్కువ.

**6.గుండె ఆరోగ్యానికి:** గుండె కండరం నిరంతరంగా పనిచేయడానికి ప్రొటీన్ అవసరం. అది గుడ్డులోని తెల్లసొనలో అపారంగా ఉంటుంది. గుండె కండరాలు పనిచేయడానికి పచ్చసొనలో ఎక్కువగా కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి 12 ఖనిజాలు, 12 రకాల విటమిన్లు ఉంటాయి.

**7.ఒత్తిడి:** ఒత్తిడిని తగ్గించే శక్తి గుడ్డులో ఉంది. తెల్లసొనలో హిస్టోడిన్, పచ్చసొనలో జింక్, కోలిన్, అయోడిన్, లినోలిక్ యాసిడ్ ఉంటాయి. వీటితో కొత్త మేధస్సు కణాలు ఎప్పటికప్పుడు ఉత్పత్తి అవుతుంటాయి. ఫలితంగా ఒత్తిడి నుండి కాపాడటమే కాక జ్ఞాపకశక్తిని, వ్యాధినిరోధక శక్తిని పెంపొందించుకోవచ్చు.

**8. మధుమేహం:** జీవనశైలిలో వ్యాధుల్లో మధుమేహం ఒకటి. గుడ్డులోని తెల్లసొనలో ఉండే ప్రొటీను ప్యాక్రియాస్ గ్రంథిని నిర్మించి, జింక్, క్రోమియం ద్వారా ఇన్సులిన్‌కు జీవక్రియ కలుగజేస్తుంది. ఇన్సులిన్ అడ్డంకిని తొలగించడానికి ఉపయోగపడే విటమిన్-ఇ, దాన్ని మెరుగుపరచడానికి కావాల్సిన మేగ్నీషియం, బయోటిన్, నియోసిన్ అనే విటమిన్లు గుడ్డులోని పచ్చసొనలో అపారం. ఐతే టైప్ 2 డయాబిటీస్ ఉన్నవారు గుడ్డును వాడరాదు. రిస్క్‌ను ఎక్కువ చేస్తుందని రిపోర్టులున్నాయి.

**9.బోలు ఎముకల వ్యాధి:** శరీరంలోని అస్థిపంజరం నిర్మాణానికి ముఖ్యమైన పోషకాలు గుడ్డులోని పచ్చసొనలో అధికంగా ఉంటాయి. ఎముకలకు కాల్షియం ముఖ్యం. దీన్ని గ్రహించడానికి విటమిన్-డి, ఎముకల్లో జరిగే జీవ రసాయనిక ప్రతి క్రియలన్నింటిలో మెగ్నీషియం చాలా అవసరం. విటమిన్-కె, ఫోలిక్ యాసిడ్, బి6, బి12 గుడ్డులో అధికంగా ఉంటాయి.

**10. కేన్సర్ నివారణి:** గుడ్డులోని పచ్చసొనలో అనేక యాంటి యాక్సిడెంట్లు ఉన్నాయి. విటమిన్-ఎ, కెరోటిన్ ద్వారా లూమీప్లేమిన్, లూమీక్రోమిన్ అనే యాంటి యాక్సిడెంట్లు ద్వారా రొమ్ము క్యాన్సర్‌ను నివారించొచ్చు. లూటిన్, జియాక్సాంథిన్ ద్వారా చర్మ క్యాన్సర్‌ను నిరోధించొచ్చు. గుడ్డు పచ్చ సొనలోని విటమిన్-ఇ క్యాన్సర్ కణాలను క్షీణించేలా చేస్తుంది.

# నవ్వే ఆరోగ్యానికి ఎంతో మేలు

ఆయుష్షును పెంచుకునేందుకు సంతోషంగా ఉండటమేనని పరిశోధకులు చెబుతున్నారు. ఈ విషయం నమ్మవచ్చంటారా...!నిజమేనని చెబుతున్నారు మానసిక వైద్యనిపుణులు. ఎవరైతే ఆనందంగా తమ జీవితాన్ని గడుపుతుంటారో అలాంటివారి ఆయుష్షు ఎక్కువగా ఉంటుందని పరిశోధకులు తెలిపారు. ఈ మధ్య జరిపిన పరిశోధనల్లో పై విషయం వెల్లడైందని పరిశోధకులు పేర్కొన్నారు. కాబట్టి ఆయుష్షును పెంచుకోవడానికి మందులు, మాకులు అవసరం లేదని వైద్యులు తెలిపారు. కేవలం హాయిగా జీవితాన్ని గడపడం వస్తే చాలంటున్నారు మానసిక వైద్యనిపుణులు.

దీనికి చేయాల్సిందల్లా ఒక్కటే..అదేంటంటే...జీవితంలో ప్రతి చిన్న సమస్య వచ్చినాకూడా దానిని పెద్ద భూతద్దంలో చూసి చలించకూడదంటున్నారు మానసిక, ఆరోగ్య వైద్య నిపుణులు. జీవితంలో ఒడిదుడుకులు సహజమే. అలాగని ప్రతి చిన్న విషయానికి తల్లడిల్లిపోవాల్సిన అవసరం లేదంటున్నారు.



జీవితంలో ఒడిదుడుకులు ఎదురైనప్పుడు వాటిని సానుకూలంగా పరిష్కరించుకోవాలి. ఎవరైతే తమ జీవితంలో వచ్చే సమస్యలను సానుకూలంగా పరిష్కరించుకోగలుగుతారో అలాంటి వారి ఆయుష్షు ఎక్కువగా ఉంటుందని, వారు జీవితంలో అనుకున్నది సాధించగలరని మానసిక వైద్యనిపుణులు సూచిస్తున్నారు.

మనిషిలో అరిషడ్వర్గాలు అనేటివి సహజంగా ఉండే లక్షణాలు. వీటిలో ఈర్ష్య అనే గుణం మనిషిలోని ఆయుష్షును క్షీణింపజేస్తుంది. దీంతో మనిషి త్వరగా మృత్యువుకు దగ్గరవుతుంటాడు. ఇప్పటివరకైతే కేవలం మనిషి ఆయుష్షుకు సుఖం అనేదిమాత్రం ఇదమిద్ధంగాచెప్పలేమంటున్నారు వైద్యులు. కాని పరిశోధనల్లో తేలిన విషయాలేమంటే ఎవరైతే సుఖ సంతోషాలతో మానసికంగా ఆనందాన్ని పొందుతుంటారో అలాంటివారు జీవితాంతం ఆరోగ్యంగానూ, ఎక్కువ ఆయుష్షు వరకు జీవిస్తుంటారని మానసిక వైద్యులు తెలిపారు. దీనికి చేయాల్సిందల్లా ఒక్కటే ...సానుకూల దృక్పథం (పాజిటివ్ థింకింగ్)తో ఆలోచిం చడం అలవాటు చేసుకోవాలి.



మానసికంగా ఎవరైతే ఆనందంగా ఉంటారో, అలాంటివారు ఎక్కువ కాలం జీవిస్తారని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రజ్ఞుడు డాక్టర్. హావర్డ్ ఎస్. క్రైడ్ తెలిపారు. దీనికి ఆయన ఉదహరిస్తూ... మనో విశ్లేషణ సిద్ధాంతాలను రూపొందించిన సిగ్మండ్ ఫ్రాయిడ్ గురించి తెలియనివారంటూ ఉండరు. అలాంటి వ్యక్తి తన జీవిత కాలంలో సంతోషంగా గడిపినందులకే ఎక్కువ కాలం జీవించారని ఆయన తెలిపారు.

660మందిపై పరిశోధన చేసిన వారిని ప్రశ్నిస్తే వారి సమాధానం ఏంటంటే.. వారు చిన్నప్పుడు ఎంత ఆనందంగా ఉన్నారో...ఇప్పుడుకూడా అంతే ఆనందంగా తమ జీవితాన్ని గడుపుతున్నారని తెలిపినట్లు పరిశోధనలో తేలిందని ఆయన వివరించారు. తమ వయసు ముదిరేకొద్దీ చాలా సంతోషంగా ఉండటానికి ప్రయత్నిస్తున్నామని వారు సమాధానమిచ్చినట్లు క్రైడ్ తెలిపారు. నిరాశతో జీవితాన్ని గడిపేవారిలో రక్తపోటు సమస్య అధికంగా కనపడుతుంటుందని, నియమానుసారం ఆహారం తీసుకోకపోవడంతో శరీరంలో కొవ్వు శాతం పెరిగిపోతుంది. ఇలా నాలుగు సంవత్సరాలు జరిగితే మృత్యువుకు దగ్గరలోనే ఉన్నట్లు భావించాలని వైద్య నిపుణులు తెలిపారు. కాబట్టి ఇలాంటి వారు తమ శరీర బరవుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలంటున్నారు వైద్యులు. అలాగే ధూమపానం, మద్యపానం చేయకుండా నియమానుసారం వ్యాయామంతోబాటు ఆహారం కూడా తీసుకోవాలని సూచిస్తున్నారు ఆరోగ్యనిపుణులు.

మనిషి వయసు పెరిగేకొద్దీ తాము తీసుకునే ఆహారంలో కూడా మార్పులు చేయాలని, శారీరక సంబంధాలను క్రమపద్ధతిలో పాటిస్తూ, ఆర్థిక స్థితిగతులపై అవగాహన పెంచుకోవాలని, శరీరంలో వచ్చే మార్పులకు అనుగుణంగా మానసిక పరిపక్వతను పెంచుకోవాలని వైద్యులు డాక్టర్. బీకీ లేవీ సూచిస్తున్నారు. తమ ఆయుష్షును పెంచుకునే విషయంలో భాగంగా ముదిమి వయసును నియంత్రించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలనుకూడా పాటించాలని లేవీ తెలిపారు. ముదిమి వయసు ప్రారంభమైందని తెలియడంతోనే సానుకూల ధోరణిని అవలంబిస్తే సమస్యే ఉత్పన్నం కాదని ఆయన సూచిస్తున్నారు. ఆయుష్షును పెంచుకునే విషయంలో భాగంగా తమ వ్యక్తిగత జీవితంలో మార్పులు తీసుకురావాల్సివుంటుంది. వ్యక్తిత్వమనేది స్థిరమైన జీవితం.

కాని ఆలోచనలను నిలుపుదల చేస్తే ముదిమి వయసునుకూడా దూరం చేయవచ్చని మానసిక వైద్యనిపుణులు చెబుతున్నారు

# ఇబ్బందిపెట్టే గురక



మన పక్కన పడుకున్న వాళ్లు ఎవరైనా గురక పెడుతుంటే మనకు నిద్ర పట్టదు. గురకలు కూడా రకరకాలుగా పెడుతుంటారు. కొన్ని గురకలు భయాన్ని పుట్టిస్తాయి. పాశ్చాత్య దేశాల్లో మొగుడి గురక తట్టుకోలేక విడాకులకై కోర్టులకు పరుగెత్తిన వాళ్లూ ఉన్నారు. గురక పెట్టేవాళ్ళు రాత్రి సరిగ్గా నిద్రపోక పగలు కునికి పాట్లు పడుతూ వాహనాలు నడిపేటప్పుడు యాక్సిడెం ట్లు చేస్తారని పలు అధ్యయనాల్లో తేలింది.

### గురక అంటే ఏమిటి?

శ్వాస లోపలికి తీసుకునేప్పుడు ముక్కు నుంచి స్వరపేటిక వరకు ఎక్కడైనా నాళాలు సన్నబడ్డా, శ్వాసద్వారాలు మూసుకుపోయినా, గాలి లోపలికి బలవంతాన తీసుకుంటున్న ప్పుడు వచ్చే శబ్దమే గురక. నాళాలు సన్నగా ఉండడంతో బలవంతాన గాలి తీసుకోవాల్సి వస్తుంది కాబట్టి గురకలో గాలి ఎక్కువ తీసుకుంటు న్నారేమో అనిపిస్తుంది చూసేవారికి. గొంతులో ఉండే కండరాల బిగువు తగ్గినప్పుడు అంగిట్లో చివరి భాగాన ఉండే కండరం సాఫ్ట్ పాలట్‌తో బాటు చుట్టుపక్కల ఉన్న ఫారింక్స్ కండ రాలు, కొండ నాలుక బలంగా లోప లికి పీల్చే గాలి వల్ల కంపిస్తాయి. ఈ కంపనం వల్ల వచ్చే శబ్దమే గురక.

నిద్రలో బలవంతాన తీసుకున్న గాలిని తిరిగి సన్నని శ్వాసనాళాల ద్వారా బయటకు నెట్టడం కష్టమైనిశ్వాస నోటి ద్వారా కూడా జరుగుతుంటుంది. అప్పుడు పెదాలు కంపించి కొన్ని రకాల శబ్దాలు వస్తుం టాయి. ముక్కు దూలం వంకరగా ఉన్నా, అడినాయిడ్స్, టాన్సిల్స్ ఉన్నా శ్వాసమార్గం సన్నబడుతుంది. ఊపిరి తేలిగ్గా లోపలికి వెళ్ళదు. గురక వల్ల నిద్ర సరిగ్గా పట్టదు. మెలకువగా ఉన్నప్పటికన్నా నిద్ర పోయేటప్పుడు శ్వాస సరిగా ఉండేట్లు శస్త్రచికిత్స చేయించుకోవాలి. అడినాయిడ్స్, టాన్సిల్స్ గాని ఉంటే తీయించాలి. థైరాయిడ్ వ్యాధి ఉన్న వాళ్ళు థైరా యిడ్ హార్మోన్లు తీసుకోవాలి. ఊబ కాయంతో బాధపడేవారు బరువు తగ్గించుకోవాలి. నిద్ర, నిద్రకు సంబంధించిన రుగ్మతపై అవగాహన పెరుగుతున్న తరుణంలో శ్వాససం బంధిత వ్యాధులు- గురక ఈ రుగ్మతలలో భాగమేనని గుర్తించారు. నిద్రలో 10 సెకన్ల పాటు శ్వాస ఆగిపోవడాన్ని అప్నియా అని, 50 శాతం కంటే తక్కువ గాలి పీల్చడాన్ని హైపాప్నియా అని అంటారు. వీటికి తోడు రక్తంలో ఆక్సిజన్ పరిమాణం కూడా బాగా తగ్గుతుంది. అబ్‌స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా (ఒఎస్ఎ) శ్వాస ప్రక్రియ జరుగుతున్నా ముక్కు-గొంతుకలో అడ్డంకుల వల్ల శ్వాస ఆగిపోతుంది. ఆ తరువాత గురక రావడం ఒక సైకిల్‌గా వస్తుంది.

## వేసవిలో జాగ్రత్తలు

వేసవిలో చర్మాన్ని కాపాడుకోవడం కోసం అన్ని వేళలా తగిన క్రీములు, ఫేస్ ప్యాక్ లు వేసుకోవడం వంటివి చేయాలి. తరచూ ముఖాన్ని చల్లని నీటితో కడిగి శుభ్రం చేసుకో వాలి. అలాగే ముఖంపై ఉండే మృతకణాలను తొలగించుకునేందుకు ప్రయత్నించాలి.

ఉదయాన్నే లేచి మీ ముఖాన్ని కొబ్బరి నీళ్లతో కడుకొంటే ముఖం ఫ్రెష్ గా కాంతివంతంగా తయారవుతుంది. చర్మం సంరక్షణలో అలోవెరా గుణాలు కలిగిన సన్ స్క్రీన్ ను రాసుకోండి. చర్మానికి కావలసిన తేమ అందుతుంది. తాజా పండ్లు, పండ్లరసాలు, చల్లని మజ్జిగను తాగాలి. పండ్ల రసాలను తాగడమే కాకుండా వీలైతే పండ్ల గుజ్జుతో ఫేస్ ప్యాక్ వేసుకోవాలి. తద్వారా పండ్ల గుణాలు మీ చర్మానికి చేరతాయి. ముఖంతో పాటు, చేతులు, కాళ్లు, కేశాలు మిగతా శరీర భాగాలను ఎండ నుంచి కాపాడుకోవాలి. ఇందుకోసం విటమిన్లు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలి. శరీరాన్ని పటిష్టంగా ఉంచుకునేందుకు ప్రతిరోజూ వ్యాయామం చేస్తూ బ్యాలెన్డ్స ఆరోగ్యాన్ని సొంతం చేసుకోండి.

# జోన్ 2 లో వాలంటీర్లకు ఇంటర్వ్యూలు



మధురవాడ : మహా విశాఖ జోన్ 2 పరిధిలో ఏర్పడిన 191 వాలంటీర్ల ఖాళీ లకు గాను సోమవారం జోనల్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఆన్ లైన్ ద్వారా సుమారు305 మంది దరఖాస్తు చేసుకోగా 237 మంది ఇంటర్వ్యూకు హాజరైనట్లు తెలిపారు. ఐదు టీమ్ లతో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5:30 నిమిషాల వరకు ఇంటర్వ్యూలు జరిగాయని త్వరలో అర్హులైన వారికి నియామక పత్రాలు అందజేస్తామని ఓ ప్రకటనలో జోనల్ అధికారులు తెలిపారు.

# ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం

## - వాడవాడలా అవగాహన కార్యక్రమాలు




దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : మండలంలోని ఏ. కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సోమవారం జాతీయ బాలికా దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా బాలికలకు వ్యాసరచన, డిబేట్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులను సమావేశపరిచి ప్రధానోపాధ్యా యురాలు వై. స్వర్ణలత, మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలను వినియోగించుకొని బాలికలు విద్యావంతులై సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు. రాజకీయ రంగం, క్రీడారంగం సామాజిక సేవా రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించిన ఇందిరాగాంధీ, పి.టి. ఉషా, కరణం మల్లేశ్వరి, మదర్ తెరిసా మొదలైన వారితో పాటు హ్యూమన్ కంప్యూటర్ గా పేరుగాంచిన శకుంతలా దేవి అంతరిక్షంలో అడుగుపెట్టిన మొట్టమొదటి భారతీయ స్త్రీ కల్పనా చావ్లా మొదలైన వారందరినీ ఆదర్శంగా తీసుకొని విద్యార్థులందరూ చదువుకోవాలని సూచించారు. ఇల్లాలి చదువు-ఇంటికి వెలుగు కుటుంబంలో స్త్రీ విద్యావంతురాలైన అప్పుడు ఆ కుటుంబం సమాజం చైతన్యవంతం అవుతుందని అన్నారు. అలాగే మండలంలోని దేవరాపల్లి, ముషిడిపల్లి, తదితర ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముషిడిపల్లి ప్రధానోపాధ్యా యులు ఉదయ భాస్కర్, ఆంగ్ల ఉపాధ్యాయులు పెద్దాడ వెంకటరమణ, సచివాలయాల మహిళా పోలీసులు, అంగన్వాడి కార్యకర్తలు, విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సత్యదేవుని నిత్యాన్నదాన ప్రధకానికి రూ.1,66,662/- విరాళం



అన్నవరం........ తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి తూర్పుగోదావరి జిల్లా అమలాపురం మండలం కామనగురువు గ్రామానికి చెందిన రాజులపూడి.సత్యనారాయణ రూ.1,66,662/- విరాళమును దేవస్థానం పిఆరో కొండలరావు కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో అక్టోబర్ 25వ తేదీన శ్రీ సత్యదేవ సమేత అనంతలక్ష్మి దేవీ పేరున అన్నదానం జరిపించవలసిందిగా కోరారు.ఈ సందర్భంగా దాతలను పిఆర్వో కొండలరావు అభినందించారు.

# ఆడ పిల్లల సాధికారతతోనే అభివృద్ధి

## : సీఆర్పీఎఫ్, డిఎల్ఎస్ఏ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి బులి క్రిష్ణ

అక్కయ్యపాలెం : ఆడ పిల్లల సాధికారతతోనే దేశం అభివృద్ధి చెందినట్లని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జి కె. కె.వి.బులి క్రిష్ణ అన్నారు జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం(సీఆర్పీఎఫ్) జిల్లా న్యాయ సేవాదికార సంస్థ(డి.ఎల్.ఎస్.ఎ)జిల్లా బాలల సంరక్షణ విభాగం లు సంయుక్తంగా సోమవారం కోవిద్ నిబంధనలు పాటిస్తూ సీతమ్మధార లోని వసంతబాల విద్యోదయ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన బాల్య వివాహ నిర్మూలన చట్టంపై వివిధ రంగాల్లో నిష్ణాతులైన నిపుణుల సారథ్యంలో అవగాహనా సదస్సు నిర్వహించారు,ఈ కార్యక్రమానికి సీఆర్పీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.శకుంతల,ఫోరం నగర కార్యదర్శి డాక్టర్ వై.కుసుమ కుమారి సారథ్యం వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కె.కె.వి.బులి క్రిష్ణ ఈ సదస్సును ఉద్దేశించి మాట్లాడారు,బాల్య వివాహాలను రూపుమాపేందుకు కార్యక్రమాలు, దీనికి సంబంధించిన చట్టాలుపై అవగాహన పాఠ్యాంశాలు మాదిరిగా మొట్ట మొదట తరగతి గది నుండి ప్రారంభిస్తే వారి పరిణతితో జీవితాలను పూల బాటలో నడవగలరని అన్నారు,బాల్య వివాహాలకు దూరంగా ఉంటూ బాలికలు జాతికి గర్వ కారణంగా అభివృద్ధి పథంలో దూసుకుపోయే విధంగా అడుగులు వేయాలన్నారు, సాధికారత లక్ష్యంగా విద్య,క్రీడలు, నైపుణ్యాభివృద్ధి, సైన్స్,టెక్నాలజీ తదితర రంగాల్లో పూర్తి పట్టును సాధించి అభివృద్ధి వైపు బాలికలు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు,అనంతరం బాల్య వివాహ చట్టంపై కొన్ని ప్రశ్నలను వేస్తూ వాటికి చిరునవ్వులు చిందిస్తూ చక్కని సమాధానాలు చెప్పించే ప్రయత్నం చేయడం బాలికలను ఆనంద పరవశుల్ని చేసింది. చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం(సీఆర్పీఎఫ్) రాష్ట్ర కన్వీనర్ గొండు సీతారాం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.శకుంతల నగర కార్యదర్శి డాక్టర్ వై.కుసుమ కుమారిలు మాట్లాడుతూ తమ ఫోరం నిర్విరామంగా జిల్లాలోని అన్ని శాఖల అధికారుల సమన్వయంతో బాల్య వివాహాలు నిలుపుదల,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు తనదైన శైలిలో ముందుకు వెళ్లి చక్కని బాలల హక్కుల పరిరక్షణ సంస్థగా గుర్తింపు పొందుతుండడం గర్వంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో న్యాయవాది రెహమున్నీషా బేగం, వి.బి.వి.హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని జి.బి.ఉషారాణి, మజ్జి వలస ప్రధానోపాధ్యాయులు ఎం.ఎం.పట్నాయక్, జి.సి.డి.ఓ.శ్రీమతి సి.హెచ్.రాజేశ్వరి, ఎ.జి.సి.డి.ఓ.బి.గీత,జిల్లా బాలల సంరక్షణా విభాగం ప్రతినిధి ఎ.ఆనంద్, ఫోరం రాష్ట్ర కో.కన్వీనర్ పి.శేఖర్, ఫోరం జిల్లా సైకాలజీ విభాగం కన్వీనర్ డాక్టర్ కె.జగ్గారావు,ఫోరం ప్రతినిధులు కె.ఎల్లయ్య,ఎ.ప్రవీణ్ త్రినాథ్,డాక్టర్ సురేంద్ర,కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

# సామాన్యులపై విద్యుత్ భారాలు వేసే ప్రతిపాదనలు ఉపసంహరించుకోవాలి

## - డిస్కంల ప్రైవేటీకరణ చర్యలు ఆపాలి.

## - విద్యుత్ శ్లాబ్ మార్చి నగరంలో 12లక్షల మంది ప్రజలపై భారాలు ఆపాలి.

## - వామపక్షపార్టీల నేతలు డిమాండ్




సీతమ్మధార (విజయభాను న్యూస్): పేద, సామాన్య ప్రజానీకంపై విద్యుత్ భారాలు వేసే ప్రతిపాదనలు తక్షణమే ఉపసంహరించుకోవాలని, కేంద్ర ప్రభుత్వం డిస్కంల ప్రైవేటీకరణ చర్యలు ఆపాలని, విశాఖనగరంలో 12లక్షల మంది ప్రజలపై పెనుభారాలు పడేవిధంగా శ్లాబులు మార్చే చర్యలు తక్షణమే ఆపాలని లిసిపిఐ రాష్ట్ర సహాయకార్యదర్శి జె.వి.సత్యన్నారాయణ మూర్తిలి లిసిపిఐఎం గ్రేటర్విశాఖనగర కార్యదర్శి ఎం.జగ్గునాయుడులిలు డిమాండ్ చేసారు.

నేడు, రేపు, ఎల్లుండి మూడురోజుల పాటు విద్యుత్ నియంత్రణామండలి (ఎపిఇఆర్సి) డిస్కంలు ప్రతిపాదించిన వాటిపై ప్రజాభిప్రాయసేకరణ చేపడుతుంది. ఈ సందర్భంగా సిపిఐ, సిపిఐఎం పార్టీలు గురుద్వార్ వద్ద ఉన్న ఎపిఇపిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం వద్ద పెద్దఎత్తున నిరసన చేపట్టింది.

ఈ ధర్నానుద్దేశించి సిపిఐ, సిపిఐఎం నాయకులు మాట్లాడుతూ ప్రజలకు ఇస్తున్న సబ్సిడీల్లో కోత విధంచే విధంగా ఈ టారిఫ్ ప్రతిపాధనలు ఉన్నాయన్నారు. విద్యుత్ సరఫరా, పంపిణీకు అయ్యే మొత్తం ఖర్చును ప్రజలపై భారాలు వేసే విధంగా 6125 కోట్ల రూపాయలు ట్రూఅప్ చార్జీలపేరుతో భారం వేయబోతున్నారన్నారు. సంపన్నులు కాల్చే ఎక్కువ కరెంటుపై తక్కువ ఛార్జీలు వేసి, తక్కువ కరెంటు కాల్చే సామాన్య ప్రజలపై ఎక్కువ ఛార్జీలు వేసే విధంగా ప్రతిపాదనలు చేయడాన్ని తీవ్రంగా ఖండిరచారు. గతంలో ఉన్న శ్లాబ్లను ఇప్పుడు మార్చివేసి మరింత భారాలు వేయబోతున్నారు. అంటే 0-30 ఒక శ్లాబ్, 31-75 ఒక శ్లాబ్ ఇలా శ్లాబులు మార్చివేయడంతో విశాఖనగరంలో 12లక్షల మందిపైన పెద్దఎత్తున భారాలు పడబోతున్నాయన్నారు. దళితులకు, గిరిజనులకు ఇచ్చే సబ్సిడీలసైతం కోల్పోయే ప్రమాదముందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలకు 300 యూనిట్లులోపు ఉన్న వారికి అమలు చేస్తుంది. ఇప్పుడు 30 యూనిట్లు లోపు ఉన్నవారికే ఈ పథకాలు అమలయ్యే పరిస్థితి వస్తుందని అన్నారు. అంటే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సైతం ప్రజలు కోల్పతారన్నారు. గతంలో చంద్రబాబునాయుడు ప్రభుత్వం ప్రపంచబ్యాంకు సంస్కరణల పేరుతో విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజాగ్రహానికి గురయ్యారు. ఇప్పుడు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం కూడా ప్రజాగ్రహానికి గురికాకుండా ఉండాలంటే ప్రజలకు నష్టదాయకమైన ఈ ప్రతిపాదనలు వెనుక్కు తీసుకోవాలని హెచ్చరించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి ఉన్న హక్కులను హరించే విధంగా వ్యవహరిస్తుంది. డిస్కంలను ప్రైవేట్వారికి కట్టబెడితే రాష్ట్రంలో బడుగు బలహీనవర్గాల వారు, రైతులు తమకున్న సబ్సిడీలను కోల్పోతారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బిజెపి విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని సూచించారు. ప్రజలపై భారాలు వేసినట్లైతే రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలను కదిలించి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి ఎం.పైడిరాజు, 78వవార్డు సిపిఐఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, సిపిఐ నాయకులు కె సత్యాంజనేయ, ఎస్.ఎ.రెహ్మాన్, జి రాంబాబు, ఎ.విమల,పి. చంద్రశేఖర్, ఆర్ శ్రీను, సిపిఐఎం నాయకులు వి.కృష్ణారావు, పి.పైడిరాజు, పి.మణి, ఆర్.పి.రాజు, వి.ఎన్.కుమార్, ఆర్.లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమ యాదవ వంశం సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



ములగాడ : (విజయ భాను న్యూస్ ): జీవీఎంసీ 61వ వార్డు మల్కాపురం ప్రకాష్ నగర్ ఏడు గుడుల కూడలి వద్ద ఆదివారం విశాఖ జిల్లా పశ్చిమ నియోజకవర్గం యాదవ వంశం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేషస్పందన లభించింది. విశాఖ జిల్లా యాదవ వంశం సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు మూర్తియాదవ్,పశ్చిమ యాదవ వంశం సంక్షేమ సంఘం అధ్యక్షుడు నమ్మి అప్పలసత్యనారాయణయాదవ్ పాల్గొని ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించవద్దని అన్నారు. స్థానికుల అవసరం మేరకు ఈ కార్యక్రం నిర్మించామని దీన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గాదం డెంటల్, అమేయ చెస్ట్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఈ శిబిరాన్ని నిర్వహించామని సుమారు 200 మందికి వైద్య సేవలు, మందులను ఉచితంగా పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ 60వ వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్, పార్టీ ఏడు వార్డుల ఇన్ చార్జ్ దాడి సత్యనారాయణ, వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్ తోనంగి వెంకటర మణియాదవ్,దేవర అప్పలరాజుయాదవ్,ఉరు కూటి మహేష్ యాదవ్,కొన అప్పలరాజుయాదవ్ పాల్గొన్నారు.

# జనావాసాల మధ్య సెల్ టవర్ నిర్మించ వద్దు





మధుసూదన నగర్ కంచరపాలెం ( విజయ భాను న్యూస్ ): జనావాసాల మధ్య సెల్ టవర్ నిర్మించడం వలన ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని, సెల్ టవర్ నుంచి విడుదలయ్యే రేడియేషన్ ద్వారా చిన్నపిల్లలు, గర్భిణీలు, వృద్ధులకు చెడు ప్రభావాలు కలుగుతాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

కంచరపాలెం మధుసూదన్ నగర్ లో టవర్ నిర్మాణం చేస్తుండడంతో స్థానికులు టవర్ ఏర్పాటు చేస్తే తమ ఆరోగ్యా లు దెబ్బతింటాయని శ్రీనివాస్ నగర్ మధుసూదన్ నగర్, బాబ్జి నగర్ వాసులు ఆపాలని నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో గ్రామ ప్రజలు తమ్మినేని మోహన్ రావు, గ్రినేట్ ప్రసాదరావు, పెద్దిరెడ్డి అప్పారావు, జక్కంపూడి సతీష్, షేక్ అబ్బు, సూరిబాబు, కలిమి రెడ్డి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ కనెక్ట్ ద్వారా పాడేరుకు 164.24 కోట్ల పనులు

## - పాడేరులో 120.24 కోట్లు పనులు - ఎల్ డబ్ల్యూ ఈ స్కీమ్ కు 44 కోట్లు పనులు

## - ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణ



పాడేరు : ఏజెన్సీలో రోడ్లు లేని గిరిజన ఆవాసాలకు మిషన్ కనెక్ట్ పాడేరు కింద రూ 164.24 కోట్ల వ్యయంతో పనులు చేపడుతున్నామని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ పేర్కొన్నారు.మిషన్ కనెక్ట్ పాడేరులో రూ 120.24 కోట్లు ఎల్ డబ్ల్యూ ఈ లో 44 కోట్లు పనులు ప్రారంభించడానికి జిల్లా కలెక్టర్ నుండి పరిపాలనా పరమైన అనుమతులు పొందామని స్పష్టం చేశారు. గిరిజన సంక్షేమ శాఖ పంచాయతీరాజ్ శాఖ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ అధికారులతో సోమవారం ఆయన క్యాంపు కార్యాలయం నుండి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక పరమైన మంజూరు లు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వచ్చే ఫిబ్రవరి 1 నుండి పనులు ప్రారంభించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మిషన్ కనెక్ట్ పాడేరులో వంతెనలు, కల్వర్టులు, తాగునీటి పథకాలు, నిర్మిస్తామన్నారు. పనులు ఎక్కడ డూప్లికేట్ కాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రహదారుల నిర్మాణాలు ప్రారంభానికి ముందుగా ఆయా ప్రాంతాలలో ఏఈఈ లు పర్యటించి పూర్తిగా అవగాహన పెంచుకోవాలని చెప్పారు.

గ్రామ పంచాయితీలో విధులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్ సేవలను వినియోగించుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కాంపొండ్ డెంట్ క్రింద జరుగుతున్న పనులను ఎంపీడీవోలు, ఉపాధి హామీ ఏపీ వోలు పరివేక్షించాలని తెలియజేశారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాల ప్రగతిని సమీక్షించారు. పాఠశాల భవనాలు, డార్మెంటరీ ,కిచెన్ కం డైనింగ్ ,సిబ్బంది నివాస గృహాలు పురోగతిపై ఆరా తీశారు. నిర్దిష్టమైన సమయానికి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పటిష్టమైన నాణ్యతా ప్రమాణాలు పాటించాలని చెప్పారు. అదే విధంగా గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియం పనులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. వెలుగు అధికారులతో వీడి వి కే లు, హట్ బజార్ల నిర్మాణాలపై సమీక్షించి పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఎస్ ఈ ఎస్ శ్రీనివాస్ ,పాడేరు ఈఈ డి వి ఆర్ ఎం రాజు,అరుకు ఈ ఈ కె.వేణుగోపాల్, పంచాయతీరాజ్ ఈఈ కే మాలకొండయ్య, పంచాయతీరాజ్ పి ఐ యు ఈఈ శ్రీనివాస రావు, 11 మండలాల డి ఇ ఈ లు, ఏ ఈ లు,వెలుగు ఏ పి డి మురళి ,ఉపాధి హామీ ఏపీ డి జే గిరిబాబు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ పై అవగాహన పెంచండి

## - జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ




భీమునిపట్నం (విజయభాను న్యూస్): స్వచ్ఛ సర్వేక్షన్ పై నగర ప్రజలకు అవగాహన కల్పించాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జోన్-1 భీమిలిలోని 4వ వార్డు పరిధిలో చేపలుప్పాడ, చుక్కవాని పాలెం, పెద కాపులుప్పాడ, దిబ్బపాలెం తదితర ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ డి. కొండబాబుతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్-2022లో మొదటి ర్యాంకు సాధించేందుకు అందరి సహకారం అవసరమని, ముఖ్యంగా వార్డులోని ప్రజలకు స్వచ్ఛ సర్వేక్షన్-2022 పై అవగాహన కల్పించాలని, చెత్త నిర్వహణ లో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని, ప్రజలకు తడి-పొడి చెత్త వేరు చేసి ఇచ్చే విధంగా తెలియపరిచి, చెత్తను వేరువేరుగా తీసుకోవాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా చూడాలని, వార్డులో పచ్చదనం పెంపొందించాలని, కాలువలోను, రోడ్లపై ఉన్న వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించి డంపింగ్ యార్డుకు తరలించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్వచ్ఛ సర్వేక్షణ-2022 ర్యాలీలో పాల్గొన్నారు. వార్డులో దోమలు అధికంగా ఉన్నందున ఫాగింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. వార్డులో కచ్చా కాలువలు ఉన్నందున మురుగు సరిగా పోవడం లేదని, పక్క కాలువలు నిర్మించాలని, శిథిలావస్థలో ఉన్న గవర్నమెంట్ బిసి హాస్టల్ ను తొలగించి, దాని స్థానంలో స్కూలుకు అదనపు గదులు నిర్మించాలని, సర్వే నెం. 51/1 లో ఉన్న ఖాళీ స్థలంలో కళ్యాణ మండపం నిర్మించాలని, బీచ్ రోడ్లో చేపలుప్పాడ నుండి చుక్కవాని పాలెం వరకు మురుగు పోయేందుకు పెద్దకాలువలు నిర్మించాలని స్థానిక కార్పొరేటర్ కమిషనర్ దృష్టికి తీసుకురాగా కమిషనర్ బదులిస్తూ 4వ వార్డులో ఉన్న ప్రతి సమస్యను వార్డు అభివృద్ధి పథకంలో పొందుపరిచి ప్రాధాన్యత ప్రకారం అభివృద్ధి చేస్తామని తెలియజేశారు.

భీమిలి మూడో వార్డులో ప్రధాన రహదారిపై ఉన్న మున్సిపల్ దుకాణాలు శిథిలావస్థలో ఉన్నందున వాటిని తొలగించి వాటి స్థానంలో నూతనంగా నిర్మించుటకు అంచనాలు తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భీమిలి జోనల్ కమీషనర్ వెంకట రమణ ,ఎసిపి అరుణవల్లి, ఈ.ఈ.మత్స్య రాజు ,శానిటరీ ఇన్స్పెక్టర్ మహాలక్ష్మీ నాయుడు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రుణవిముక్తి ద్వారా సుమారు 17,189 ఎస్సి రైతులకు లబ్ధి

- జాతీయ అంతర్జాతీయ పెట్టుబడులు ఆకర్షించేలా ప్రణాళికలు సిద్ధం చేసిన రాష్ట్ర ప్రభుత్వం.
- పురాతన, తాళపత్ర గ్రంధాలను డిజిటలైజ్ చేయనున్న ఆంధ్ర యూనివర్సిటీ.
- ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయి రెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నిరుపేద ఎస్సీ రైతుల దీర్ఘకాల నిరీక్షణకు మోక్షం లభించిందని, భూ కొనుగోలు పథకం ద్వారా లబ్ధిపొందిన ఎస్సీలను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రుణ విముక్తులను చేయనుందని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. ప్రభుత్వ నిర్ణయంతో 17,189 మంది ఎస్సీ లబ్ధిదారులకు సంబంధించిన 18,235.37 ఎకరాల వ్యవసాయ భూములు రిజిస్ట్రేషన్ శాఖలో ఉన్న తనఖా నుంచి విముక్తి కానున్నాయని అన్నారు. 2008 లోపు రూ.లక్షలోపు రుణాలకు రుణమాఫీ చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. 2009లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జీవో ఇచ్చినప్పటికీ ఆయన మృతితో ఆ జీవోను కాంగ్రెస్, టిడిపి ప్రభుత్వాలు అటకెక్కించాయని అన్నారు. తండ్రి ఇచ్చిన జీవోను తనయుడు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన ప్రభుత్వంలో అమలు చేస్తున్నారని అన్నారు. జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులు ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందని, వచ్చే 12 నెలల్లో రూ.18,300 కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా ఏపీఈడీబీ (ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్ మెంట్ బోర్డ్) జాతీయ, అంతర్జాతీయ రోడ్ షోలు నిర్వహించనుందని అన్నారు. కీలక సదస్సుల్లో పాల్గొని, రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాలను వివరించనుందని పేర్కొన్నారు. ఈ మేరకు 9 అంతర్జాతీయ, 41 జాతీయ రోడ్ షోలలో రాష్ట్ర బృందం పాల్గొననున్నట్లు తెలిపారు. దుబాయ్ ఎక్స్పోలో ఫిబ్రవరి 11 నుంచి 17 వరకు ఏపీ పెవిలియన్ పాల్గొంటుందని, జూన్లో స్విట్జర్లాండ్ లో జరుగు వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు రాష్ట్ర బృందం హాజరవుతుందని అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం సరైన దిశలో ఒక గొప్ప అడుగు వేసిందని అరుదైన, పురాతనమైన 2,100 తాళపత్ర గ్రంధాలు, 560 పేపర్ గ్రంధాలను డిజిటలైజ్ చేయడం ప్రారంభించిందని అన్నారు. ఈ మేరకు ప్రజలు వేదాల నుండి వైద్యం వరకు వాటిని ఉపయోగించుకోవచ్చు, ఇది నిజంగా అమూల్యమైనదని ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు.

# జాతీయ భావం ఉట్టి పడేవిధంగా జనగణమన గీతాలాపన

- వేలాది మందితో తొలిసారి ఆన్ లైన్ లో నిర్వహణ
- గొంతు కలిపిన మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ఎమ్మెల్సీ మాధవ్

విశాఖపట్నం( విజయభాను న్యూస్) : ప్రజలలో జాతీయ భావం ఉట్టిపడే విధంగా విశాఖ వేదికగా జూమ్ ఆన్లైన్, యూట్యూబ్ మాధ్యమాల ద్వారా జనగణమన గీతాలాపన జరిగింది. లింకా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం దక్కించుకునే యత్నంకై ఆజాదీకా అమృత్ మహోత్సవ్ లో భాగంగా ఎ క్రియేటివ్ మేకర్స్ ఇన్ ఈవెంట్స్ (యాక్మీ), ఐ.టి.సి గ్లోబల్ అండ్ డార్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని సోమవారం నగరంలోని హోటల్ మేఘాలయ లో నిర్వహించారు.

దేశంలో ప్రధమంగా ఆన్లైన్ వేదికగా వేలాది మందిని ఒకే తాటిపైకి తీసుకొచ్చి జనగణమన గీతాలాపన గావించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశ్వకవి, నోబెల్ బహుమతి విజేత రవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన జనగణమన ను

జాతీయ గీతంగా 1950 జనవరి 24న రాజ్యాంగం ఆమోదించిందన్నారు. సరిగ్గా ఇలాంటి రోజున యాక్మి సంస్థ వేలాది మందితో జనగణమన పాడించడం నిజంగా అభినందనీయమని కొనియాడారు. యువతలో దేశభక్తిని నింపేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ జాతీయ గీతం భారత జాతి సమగ్రతను చాటిచెబుతుందన్నారు. వందేమాతరం, జనగణమన ఈ రెండు గీతాలను బెంగాలీ కవులు బంకిమ్ చంద్ర చటర్జీ , రవీంద్రనాథ్ ఠాగూర్.. భారతదేశం విపత్కర పరిస్థితుల్లో ఉన్నప్పుడు రచించారని ప్రస్తావించారు.

విశ్వకవి రవీంద్రనాథ్ ఠాకూర్ రచించిన జాతీయ గీతం ఆమోదించిన జనవరి 24న ఇలాంటి మంచి కార్యక్రమాన్ని తలపెట్టిన నిర్వాహకులను అభినందించారు. లీడర్ పత్రిక అధినేత రమణ మూర్తి మాట్లాడుతూ.. ఇటీవల ఒక జాతీయ మీడియా ఛానల్ ఇటీవల నిర్వహించిన సర్వేలో అనేకమంది విద్యార్థులు కూడా స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవానికి తేడా చెప్పలేని పరిస్థితి ఉందని అన్నారు. ఇటువంటి పరిస్థితులలో యాక్మీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం ఎంతో స్ఫూర్తివంతమైనదని అన్నారు.

యాక్మీ వ్యవస్థాపక అధ్యక్షుడు పి.ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ.. సామూహిక జాతీయ గీతాలపన కార్యాక్రమాన్ని గతంలో బహిరంగంగా పెద్దఎత్తున నిర్వహించామని తెలిపారు.



కోవిడ్ నేపథ్యంలో నిర్వహించిన కార్యాక్రమానికి మంచి స్పందన లభించిందని అన్నారు. తొలిసారిగా జూమ్ ఆన్లైన్లో నిర్వహించిన సామూహిక తెలుగు రాష్ట్రాలు,కర్ణాటక తదితర ప్రాంతాల నుండే కాక విదేశాలనుంచి కూడా పలువురు ఆన్ లైన్లో జాతీయ గీతాన్ని ఆలపించారన్నారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ ఏసీపీ హర్షిత చంద్ర, ఐటీసీ గ్లోబల్ అండ్ డార్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పి.రతన్ రాజు, డి.లాజరస్, ఈటీవీ పాడుతా తీయగా విజేత పి. హర్షిత, అక్షయ, పి. ఆనంద కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించిన నెడ్ క్యాప్ చైర్మన్, ఉత్తర సమన్వయ కర్త కె కె రాజు



సీతమ్మధార (విజయభాను న్యూస్) : విశాఖ ఉత్తర నియోజకవర్గంలో గల ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు సోమవారం గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజక వర్గం నుండి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజు కి స్వయంగా విన్నవించారు. వారి వద్ద నుండి సంబంధిత వినతి పత్రాలు, దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కరించారు. మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ గ్రీవెన్స్ లో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ కె.వి.యన్ శశికళ, కార్పొరేటర్లు కటారి అనిల్ కుమార్ రాజు, ఆళ్ళ లీలావతి శ్రీనివాస్, కంటిపాము కామేశ్వరి,పి.వి సురేష్,మాజీ కార్పొరేటర్లు బులుసు జగదీష్,కె.వెంగళరావు, కలబంది బద్రీనాథ్, వసంతల అప్పారావు,కొరిబిల్లి విజయ్, కె.చిన్నా,రాజేష్,కె.సుశీల, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 27న పంచగవ్య ఉత్పత్తుల ప్రారంభం

## ఏర్పాట్లను పరిశీలించిన జెఈవో శ్రీ వీరబ్రహ్మాం



తిరుమల/తిరుపతి (విజయభాను న్యూస్) : కోయంబత్తూరుకు చెందిన ఆశీర్వాద్ ఆయుర్వేద సంస్థ సహకారంతో టీటీడీ తయారు చేసిన 15 రకాలు పంచగవ్య గృహ ఉత్పత్తులను జనవరి 27 వ తేదీ ప్రారంభిస్తున్నామని జెఈవో వీరబ్రహ్మాం తెలిపారు. తిరుపతి డిపిడబ్ల్యు స్టోర్ లోని తయారీ ప్లాంట్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టీటీడీ గో సంరక్షణకు పెద్ద పీట వేస్తోందన్నారు. ఇందులోభాగంగానే పంచగవ్య ఉత్పత్తుల తయారీకి పూనుకుందని చెప్పారు. టీటీడీ చైర్మన్, ఈవో, అదనపు ఈవో ప్రత్యేక శ్రద్ధతో తక్కువ సమయంలోనే ఈ ఉత్పత్తుల తయారీ సాకారం అయ్యిందన్నారు. దీంతో పాటు డ్రై ఫ్లవర్ టెక్నాలజీతో తయారు చేసిన చిత్ర పటాలు, ఇతర ఉత్పత్తుల విక్రయాలు కూడా అదే సందర్భంగా ప్రారంభించడానికి ఏర్పాట్లు చేశామన్నారు. టీటీడీ ఉద్యోగులకు నగదు రహిత వైద్యం అందించడానికి పలు ఆసుపత్రులతో ఎంఓయు కుదుర్చుకోవడం జరుగుతుందన్నారు. సి ఈ నాగేశ్వరరావు, గోశాల డైరెక్టర్ డాక్టర్ హరినాథ రెడ్డి,విజి ఓ మనోహర్, అదనపు ఆరోగ్యాధికారి డాక్టర్ సునీల్ కుమార్ పాల్గొన్నారు.

# తెదేపా నేత బుద్దా వెంకన్న అరెస్టు

విజయవాడ: తెదేపా నేత బుద్దా వెంకన్న ను పోలీసులు అరెస్టు చేశారు. ఇవాళ ఉదయం మీడియా సమావేశంలో ఏపీ మంత్రి కొడాలి నాని, డీజీపీ సవాంగ్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో ఆయన్ను ప్రశ్నించేందుకు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 3 గంటలుగా వాదోపవాదాలు జరిగిన తర్వాత వెంకన్నను పోలీసులు అరెస్టు చేసి విజయవాడ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. తాను మాట్లాడిన మాటలు వాస్తవమేనని, డీజీపీ సవాంగ్.. సీఎం జగన్‌కు తొత్తుగా పని చేస్తున్నారని బుద్దా వెంకన్న ఈ సందర్భంగా ఆరోపించారు. ఈరోజు ఉదయం మీడియా సమావేశంలో బుద్దా వెంకన్న మాట్లాడుతూ.. సంక్రాంతికి గుడివాడలో క్యాసినో నిర్వహించారని, అందులో డీజీపీ వాటా ఉన్నందునే మంత్రి కొడాలి నానిపై చర్యలు తీసుకోవడం లేదని వ్యాఖ్యానించారు.

# ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలి

- మనసులో ఒకటి బయట ఒకటి చెప్పే మనస్తత్వం జగన్ ది కాదు
- చీటికీ మాటికీ సీఎంను దూషించడం సబబు కాదు
- వుడా మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే, వైసీపీ సీనియర్ నాయకులు డాక్టర్ ఎస్. ఏ.రెహ్మాన్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పీఆర్సీ విషయమై మొండి పట్టుదలకు పోకుండా ప్రభుత్వానికి సహకరించాలని వుడా మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే, వైసీపీ సీనియర్ నాయకులు డాక్టర్ ఎస్. ఏ.రెహ్మాన్ కోరారు.సోమవారం కృష్ణా కళాశాల సమీపంలోని వైసీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పీఆర్సీ విషయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెనుకడుగు వేసే మనిషి కాదని ఇప్పుడున్న పరిస్థితుల్లో 27శాతం ఐఆర్ ఇవ్వడం వల్ల ప్రభుత్వంపై 18 వేల రూపాయల అదనపు భారం పడిందని అన్నారు.ఉద్యోగుల కోర్కెలు తీర్చేందుకు జగన్మోహన్ రెడ్డి ఏమాత్రం వెనుకడుగు వేయరని ఆయన ఉద్యోగుల పక్షపాతి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాదిరిగా మనసులో ఒకటి బయటకు మరొకటి చెప్పే మనస్తత్వం గల మనిషి జగన్ కాదన్నారు.

ముఖ్యమంత్రిని చీటికి మాటికి దూషించడం సరికాదని ప్రతిపక్ష పార్టీలకు పని లేక విమర్శలు చేస్తుంటాయని అన్నారు. ఉద్యోగులు సంయమనంగా వ్యవహరించి ప్రభుత్వంకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల పీఆర్సీ విషయంలో ముఖ్యమంత్రి నియమించిన మంత్రుల కమిటీ ఉద్యోగులతో సంప్రదింపులకు సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు. ప్రభుత్వం ఇప్పటికే ఉద్యోగులకు ఇళ్ళు కేటాయిస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందేనని అన్నారు.చర్చల ద్వారానే సమస్య పరిష్కారం కానుందని ఉద్యోగులు దూరదృష్టితో ఆలోచించి ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.విశాఖ నగరాభివృద్ధి, ముస్లింల ప్రగతి ధ్యేయంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విశాఖలోని నాలుగు స్థానాలను గెలిపించేందుకు కృషి చేస్తానన్నారు.వుడా చైర్మన్ గా భీమిలి బీచ్ రోడ్డు అభివృద్ధికి పాటు పడ్డ విషయం తెలిసిందేనని అన్నారు.

తాను పార్టీ మారుతున్నట్లు కొందరు పనిగట్టుకొని ప్రచారం చేస్తున్నారని అందులో ఏమాత్రం వాస్తవం లేదని పేర్కొన్నారు. విశాఖపట్టణంలో అబ్దుల్ కలాం కల్చరల్ సెంటర్ మరియు అన్యాక్రాంతమైన ఐదువేల ఐదువందలఎకరాల వక్ఫ్ ఆస్తులు తిరిగి స్వాధీనం చేసుకోవడానికి కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డిలు తనను ఎంతగానో ప్రోత్సాహిస్తున్నారని దీన్ని చూసి ఓర్వలేక కొందరు స్వార్థపరులు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు ప్రచారం చేస్తున్నారని రహమాన్ తీవ్రంగా ఖండించారు.

# క్రికెట్ అభిమానులకు నిరాశ




మధురవాడ (విజయభాను న్యూస్): క్రికెట్ అభిమానులకు ఈ సారి కరోనా నిరాశ మిగిల్చింది, ఫిబ్రవరి 18 వ తారీఖున భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య విశాఖలో జరగవలసిన 2వ అంతర్జాతీయ టి 20 క్రికెట్ మ్యాచ్ కోల్కత్తాకు తరలిపోయింది. రొండు సంవత్సరాల సుదీర్ఘ విరామం తరువాతా విశాఖలో జరగనున్న అంతర్జాతీయ టి 20 మ్యాచ్ కోసం ఎన్నో ఆశలు పెట్టుకున్న క్రికెట్ ప్రేమికులకు కరోనా మరోసారి నిరాశ మిగిల్చింది.

రాష్ట్రంలో కోవిడ్ థర్డ్ వేవ్ విజృంభించడంతో బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటనలో తెలిపింది.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com